నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం | 9 జనవరి 2025 | విజయవాడ
visit us @ http://epaper.suryaa.com
సూర్య 18వ వసంతంలోకి ...
సంపుటి 18 | సంచిక 79
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం శుద్ధ దశమి ఉ.11.55 వరకు, భరణి మ.3.07, వర్జ్యం రా.2.24 నుంచి 3.54 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.14 నుంచి 10.58 వరకు తిరిగి మ.2.37 నుంచి 3.21 వరకు



## విశాఖలో మార్మోగిన
# నమో.. నమో
## ఏపీతో భుజం..భుజం కలిపి నడుస్తాం
### రూ. 2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభం
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ప్రధాని నరేంద్రమోడీ హామీ

- ఆశలు..ఆశయాలకు మద్దతుగా ఉంటా...!
- రాష్ట్రాభివృద్ధికి అండగా ఉంటా
- నా ప్రేమాభిమానాలు చూపించే సమయమిది
- విశాఖ సభలో ప్రధాని నరేంద్ర మోడీ

ప్రధాని మోడీ మాట్లాడుతూ తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

3 లో





## డిల్లీ వాసులకు కాంగ్రెస్ హామీల వర్షం
- రూ.25 లక్షల ఆరోగ్య బీమా
- జీవన్ రక్ష యోజన పథకం ప్రకటన

6 లో

## వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల జారీలో అపశ్రుతి
- తోపులాటలో నలుగురు మృతి
- పలువురికి గాయాలు

2 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



- 50 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 18 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 1.89 శాతం నష్టపోయిన అదానీ పోర్ట్స్ షేరు విలువ

వివరాలు-5లో

క్రీడాకారులను ప్రోత్సహించడం
## శుభపరిణామం



6 లో

క్రీడాకారులను ప్రోత్సహించే చర్యలు చేపట్టడం శుభపరిణామమన్న గోపీచంద్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ కలిశారు. జుబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రభుత్వ వైద్యంలో అనేక
## సంస్కరణలు



- అమీర్ పేట్ సీహెచ్‌సిను పరిశీలించిన హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి
- డాక్టర్లు, ఎమర్జెన్సీ, గైనిక్, మందులు, ల్యాబ్‌లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

వివరాలు-7లో

గ్రామీణాభివృద్ధియే
## మా లక్ష్యం




6 లో

- గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమం
- ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- గ్రామాల్లో ఉన్న మహిళా కేంద్రాల పరిస్థితి ఆరా తీసిన మంత్రి సీతక్క
- ట్రాన్స్ జెండర్‌ల క్లినిక్ తెలంగాణలోనే ఉన్నాయి

గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు రాష్ట్రంలో కోట్లాదిమంది జీవితాలతో ముడిపడి ఉన్నాయి. ఈ శాఖల ద్వారా మెరుగైన సేవలు రాష్ట్ర ప్రజలకు అందాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి సీతక్క అన్నారు.

## అంతా ఇంతే!




అన్ని ఎన్నికల్లో విశాఖ ఓట్లలో ఢోకా లేదు సార్

చంద్రబాబు నేతృత్వంలో 2047
## విజన్ సాకారం



2 లో

- పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు
- విశాఖలో ఏపీ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్‌లో మంత్రి నారా లోకేష్

సీఎం నారా చంద్రబాబు నేతృత్వంలో 2047 విజన్ సాకారం అవుతుందని, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ డిజిటల్ టెక్నాలజీ పవర్ హౌస్‌గా మారుతుందని విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఏపీ డీటీఐ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్-2025 కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు.

## ట్రస్మాకు అండగా ఉంటా

- ఘనంగా ట్రస్మా రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం
- బడ్జెట్ స్కూల్స్‌కి బరోసా ఇచ్చిన మంత్రి తుమ్మల
- ట్రస్మాకు అండగా ఉండటం నా బాధ్యత
- ట్రాస్మా రాష్ట్ర కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారంలో మంత్రి తుమ్మల



6 లో

తాను ట్రస్మాకు అండగా ఉంటానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ట్రస్మా రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

## గడ్కరీతో ఏపీ రవాణా శాఖ మంత్రి భేటీ

- పలు అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకారం కోరిన మంత్రి రాంప్రసాద్
- ప్రమాదల నివారణ లో భాగంగా కడప - రాయచోటిలో 4 కిలోమీటర్ల టన్నెల్ ఏర్పాటుకు సర్వం సిద్ధం
- ఇటీవల సమగ్ర నివేదిక సిద్ధం చేసిన కేంద్ర రవాణా బృందం



2 లో

యూనిటీమాల్‌తో
## చేనేతకు ఊతం



2 లో

- కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మిస్తున్న వెల్లడి
- 5 ఎకరాల్లో రూ.172 కోట్లతో భారీ భవంతి
- నగరంలోని ఆప్కో లేపాక్షి షోరూమ్ సందర్శన
- లక్ష్యాల మేరకు అమ్మకాలు పెంచాలి : సవిత

# చంద్రబాబు సెక్యూరిటీలో మార్పులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సెక్యూరిటీలో మార్పులు జరిగాయి. కొత్తగా కౌంటర్ యాక్షన్ టీమ్ రంగంలోకి దిగింది. చంద్రబాబుకు ముప్పు పొంచి ఉందనే హెచ్చరికలతో.. ఎస్ఎస్‌జీ (స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్)లో ఇటీవల పలు మార్పులు చేశారు. ప్రస్తుతం చంద్రబాబుకు భద్రత కల్పిస్తున్న ఎన్ఎస్‌జీ బ్లాక్ క్యాట్ కమాండోలు, ఎస్ఎస్‌జీ సిబ్బందికి ఇప్పుడు కౌంటర్ యాక్షన్ టీమ్ కూడా రక్షణగా ఉంటుంది. ఈ మేరకు ఆరుగురు కౌంటర్ యాక్షన్ కమాండోలు విధుల్లో ఉంటున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా భద్రతాపరమైన మార్పులు చేశారు. చంద్రబాబుకు మూడంచెల భద్రత కల్పిస్తారు.. ఎన్ఎస్‌జీ తొలి, ఎస్ఎస్‌జీ రెండు వలయాల్లో సెక్యూరిటీని కల్పిస్తాయి. మూడో వలయంగా సీఎం పర్యటనలకు వెళ్లినప్పుడు అక్కడి పోలీసు యూనిట్లకు చెందిన సాయుధ బలగాలు భద్రతను ఇస్తాయి. వీరితో పాటుగా ఇప్పుడు కొత్తగా ముఖ్యమంత్రి సమీపంలో ఆరుగురు కౌంటర్ యాక్షన్ కమాండోలు సెక్యూరిటీగా ఉంటారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే.. ఎన్ఎస్‌జీ, ఎస్ఎస్‌జీ ముఖ్యమంత్రిని రక్షించి సురక్షితంగా ఉండే ప్రాంతానికి తీసుకెళతారు. ఈలోపు కౌంటర్ యాక్షన్ టీమ్ బయటి నుంచి దాడి చేసే వారిని ఎదుర్కొంటుంది. ప్రధానమంత్రి భద్రతను పర్యవేక్షించే ఎస్పీజీ (స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్) ఈ కౌంటర్ యాక్షన్ కమాండోలకు శిక్షణను ఇచ్చాయి. ఈ టీమ్‌లో కమాండోలు ప్రత్యేకంగా నలువు రంగు చొక్కా, గోధుమ రంగు ప్యాంటు డ్రెస్ కోడ్ ఉంది. వీరి షర్ట్‌పై ఎస్ఎస్‌జీ అని రాసి ఉంటుంది.

### కర్నూలు జిల్లాలో

# పవన్ పర్యటన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈనెల 9వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. 9న ఉద్యం 11గంట్లకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి ఉ.11:45 గం.లకు కర్నూలు విమానాశ్రయం చేరుకుంటారు. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి ఉ.11:50 గంట్లకు హెలికాప్టర్ లో బయలుదేరి గణి సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించి మ.12:30 గం.లకు అప్పర్ రిజర్వాయర్ దగ్గర ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అప్పర్ రిజర్వాయర్ హెలిప్యాడ్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.12:40 గం.లకు అప్పర్ ఇన్టేక్ వ్యూ పాయింట్ కు చేరుకుంటారు. మ.12:40గం.ల నుండి మ.1:15 గం.ల వరకు ప్రాజెక్ట్ ను పరిశీలించి, మ.1:15 గం.లకు అప్పర్ ఇన్టేక్ వ్యూ పాయింట్ నుండి రోడ్డుమార్గాన బయలుదేరి మ.1:25 గం.లకు పవర్ హౌస్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి మ.1:40 గం.లకు రోడ్డు మార్గాన బయలుదేరి మ.1:45 గం.లకు టిఆర్సి వ్యూ పాయింట్ చేరుకుంటారు.

### శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి

## పీఠాధిపతి పట్టాభిషేక మహోత్సవం



విజయవాడ,మేజర్‌న్యూస్:: అఖిలభారత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పీఠాధిపతిగా పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 8న శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు అఖిలభారత వాసవి సత్ర సముదాయాల చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు చెప్పారు. బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పీఠాధిపతిగా పరమ పూజ్య ప్రజ్ఞానంద సరస్వతి బాల స్వామీజీకి పట్టాభిషేక నిర్వహిస్తున్నట్లుగా ఆయన పేర్కొ న్నారు. ఈ పట్టాభిషేక మహోత్సవ కమిటీ చైర్మన్ ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్య క్షులు పెనుగొండ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సత్ర సముదాయాల ప్రాంగణంలో ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# యూనిటీమాల్‌తో చేనేతకు ఊతం

- మాల్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన మంత్రి
- కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మిస్తున్న వెల్లడి
- 5 ఎకరాల్లో రూ.172 కోట్లతో భారీ భవంతి
- నాలుగు అంతస్తులతో భవన నిర్మానం
- సీ వ్యూతో చేనేత, హస్త కళల ఉత్పత్తుల షాపులు, మినీ థియేటర్లు, కన్వెన్షన్ హాలు ఏర్పాటు
- నగరంలోని ఆప్కో, లేపాక్షి షోరూమ్ సందర్శన
- లక్ష్యాల మేరకు అమ్మకాలు పెంచాలి : మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : యూనిటీమాల్ నిర్మాణంతో చేనేత, హస్త కళల ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించడంతో పాటు చేనేత కళాకారులకు ఆర్థిక భరోసా లభించనుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత తెలిపారు. బుధవారం ఆమె విశాఖపట్నంలో రామానాయుడు స్టూడియో పక్కన ఉన్న యూనిటీమాల్ కు కేటాయించిన స్థలాన్ని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణితో మంత్రి పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.172 కోట్లతో చేపడుతున్న యూనిటీమాల్ నిర్మాణ ప్లాన్ గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాలుగు అంతస్తుల్లో చేపడుతున్న యూనిటీమాల్ ను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మించాలని ఆదేశించారు. చేనేత, హస్తకళల ఉత్పత్తులు విక్రయాలు పెరిగేలా షాపులు నిర్మాణం చేపట్టాలన్నారు. చేనేత, హస్త కళల ఉత్పత్తిదారులకు ఆర్థిక భరోసా కల్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

**వ్యాపారం, వినోదం...**

యూనిటీమాల్ ను అటు వ్యాపారులకు, ఇటు వినోదానికి ప్రాధాన్య ఉండేలా నిర్మించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. జీ ప్లస్ 4 పద్ధతితో నిర్మిస్తున్న ఈ భవనంలో మొదటి రెండు అంతస్తుల్లో 62 షాపులు ఏర్పాటు చేయనున్నామని, మూడో అంతస్తులు సముద్రాన్ని వీక్షించేలా సీ వ్యూతో పాటు రెస్టారెంట్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. నాలుగో అంతస్తులో కన్వెన్షన్ హాలుతో పాటు రెండు మినీ థియేటర్లు, రిటైల్ స్టోర్లు, రెస్టారెంట్లు వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. ఒకే భవనంలో వ్యాపారాలు, వినోదం లభించేలా ఈ నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. రుషికొండ బీచ్, రామానాయుడు స్టూడియో వంటి పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులను ఆకట్టుకునేలా యూనిటీమాల్ నిర్మించనున్నామన్నారు.

**అమ్మకాలు పెంచండి...**

అనంతరం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న మోడ్రనైజ్డ్ లేపాక్షి షోరూమ్ ను, సిరిపురంలో ఉన్న ఆప్కో షోరూమ్ ను మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా షావుల్లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాలను, హస్త కళారూపాలను పరిశీలించారు. ఏయే వస్త్రాలు ఎంతమేర విక్రయిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రోజువారి అమ్మకాల వివరాలను ఆరా తీశారు. రాబోయే సంక్రాంతిని దృష్టిలో పెట్టుకుని చేనేత వస్త్రాల విక్రయాలు పెరిగేలా ప్రచారానికి పెద్దపీట వేయాలన్నారు. చేనేత వస్త్రాలపై ఇస్తున్న రాయితీపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల మేరకు అమ్మకాలు సాగించాలని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**మంత్రులు అనిత, సంధ్యారాణితో భేటీ**

విశాఖ పర్యటనకు వచ్చిన మంత్రి సవిత...మంత్రులు అనిత, గుమ్మడి సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర హోం మంత్రి అనిత నివాసంలో వారిద్దరినీ కలిశారు. ఈ సందర్భంగా ముగ్గురు మంత్రులు ప్రస్తుతం రాష్ట్రం నెలకొన్న రాజకీయాంశాలపై చర్చించుకున్నారు.

### ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమానికి

# మంత్రి కొండపల్లి శ్రీనివాస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈనెల 9, 10 తేదీల్లో ( రేవు, ఎల్లుండి) ఒరిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లో జరుగుతున్న 18వ ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరవున ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరవుతున్నారు. కేంద్ర విదేశీ వ్యవహార శాఖ మంత్రి ఎస్ జైశంకర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని రాష్ట్ర ప్రభుత్వం తరవున ఈ సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. విదేశీ వ్యవహారాల మంత్రి ఆహ్వానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరవున ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను రాష్ట్ర ప్రభుత్వం తరవున ఈ సమావేశంలో పాల్గొనవల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో పాల్గొనే నిమిత్తం మంత్రి శ్రీనివాస్ ఈరోజు రాత్ర విజయనగరం నుండి బయలుదేరి భువనేశ్వర్ వెళుతున్నారు. రేవు ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభమయ్యే ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమం రెండు రోజులు పాటు జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో నివసించే భారతీయ మూలాలున్న వారందరినీ ఏకం చేయడం తోపాటు, ఆయా దేశాల్లో భారతీయ సంతతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి తగిన పరిష్కారం కనుగొనడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో ఉన్న ప్రవాస భారతీయ ప్రముఖులు పలువురు ఈ సమావేశాల్లో హాజరవుతారు.

### చంద్రబాబు నేతృత్వంలో

# 2047 విజన్ సాకారం అవుతుంది




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృఎత్వంలో 2047 విజన్ సాకారం అవుతుందని, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ డిజిటల్ టెక్నాలజీ పవర్ హౌస్ గా మారుతుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ డీటీఐ(డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ), ఎస్టీపీఐ(సాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్-2025 కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మిట్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఏడు రంగాల్లో ఐటీ అభివృఎద్ధి, డీప్ టెక్నాలజీ ప్రాముఖ్యత, స్టార్టప్ ల వంటి అంశాలపై సదస్సులో చర్చించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మట్లాడుతూ ఏపీలో సాంకేతిక అభివృఎద్ధికి దిశానిర్దేశం చేయనున్న ఈ సమ్మిట్ లో పాల్గొనడం చాలా గర్వంగా ఉందన్నారు. భవిష్యత్ లో ఏపీ గ్లోబల్ డిజిటల్ టెక్నాలజీ హబ్ గా మారుతుందన్నారు. ఇన్నోవేషన్, డీప్ టెక్ నైపుణ్యాన్ని పెంపొందించడం ద్వారా ఆర్థిక వృఎద్ధి, సామాజిక వురోగతి సాధ్యపడుతుందన్నారు. అభివృఎద్ధికి ఇన్నోవేషన్ చాలా ముఖ్యమ్నారు. ఏఐ, రోబోటిక్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, హెల్త్ టెక్, ఎడ్యుటెక్, ఎనర్జీ స్మార్ట్ సొల్యూషన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీ రోబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయన్నారు. సామాజిక సమస్యల పరిష్కారానికి ఐటీ, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్, స్మార్ట్ టెక్నాలజీస్ కలసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

### విశ్వబ్రాహ్మణుల కుల ధ్రువీకరణ

# పత్రంలో మార్పులు చేయాలి



విజయవాడ, మేజర్‌న్యూస్: బుధవారం విజయవాడ బీసీ కమిషన్ చైర్మన్ జస్టిస్ శంకర్ నారాయణని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ కలిసి మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విశ్వబ్రాహ్మణుల కుల ధ్రువీకరణ పత్రంలో కొన్ని మార్పులు చేయవలసిందిగా ఇచ్చిన వినతిని పరిగణలోకి తీసుకొని బుధవారం విజయవాడ బీసీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్, సభ్యుల ఆధ్వర్యంలో బహిరంగ అభిప్రాయ సేకరణ చేశారు. ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాల్గొని ముందుగా సమావేశం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదములు తెలిపి నాయకులు, సంఘీయులు అందరి సూచనలు, అభిప్రాయాలూ తీసుకొని జాతి గౌరవం పెరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని చైర్మన్ సభ్యులను కోరారు.

# బ్రిటన్ పర్యటనకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. యున్కెటెడ్ కింగ్డమ్ (యూకే) పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. తాజా పాస్ పోర్టు పొందేందుకు అవసరమైన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఐదేళ్ల కాల వ్యవధితో వైఎస్ జగన్ కు పాస్ పోర్ట్ జారీ చేయాలని పాస్ పోర్ట్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. తన కుమార్తె డిగ్రీ ప్రదానోత్సవం కోసం ఈనెల 16వ తేదీన యూకే వెళ్లేందుకు అనుమతి కోరుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసుకున్న అభ్యర్థనలు ఆమోదం తెలిపింది హైకోర్టు.. ఎన్‌వోసీ ఇవ్వాలంటే స్వయంగా కోర్టు ముందు హాజరై 20వేలతో వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాల్సిందేనన్న ప్రత్యేక కోర్టు ఆదేశాలను రద్దు చేస్తూ తీర్పు వెలువరించారు.

### బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా

# మాటూరి రంగనాథ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి : బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) అమరావతి క్యాపిటల్ సెంటర్ ఛైర్మన్ గా గుడివాడ అమ్మ కనస్ట్రక్షన్స్ అధినేత మాటూరి రంగనాథ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ మేరకు అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నాగమల్లేశ్వ రరావు ప్రకటించారు. విజయవాడ వేదికగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. అమరావతి క్యాపిటల్ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎస్ సత్యన్నారాయణ, కోశాధికారిగా కెపి కిరణ్, ఉపాధ్యక్షులుగా పట్నాయక్, రాజేష్, సంయిక్త కార్యదర్శిగా వి.వెంకట నారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ మాటూరి రంగనాథ్ మాట్లా డుతూ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగ సమస్యల పట్ల సానుకూలంగా ఉండటం పరిశ్రమకు కలిసి వచ్చే అంశంగా మారిందన్నారు.

## వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల జారీలో అపశ్రుతి

### తోపులాటలో మహిళ మృతి

తిరుపతి: వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల జారీలో అపశ్రుతి .రిగింది విష్ణునివాసం వద్ద టోకెన్ల జారీ కేంద్రంలో తోపులాట, మహిళ మృఎతి తోపులాటలో తమిళనాడు సేలంకు చెందిన భక్తురాలు మృఎతి చెందింది. మరో నలుగురికి గాయాలు కావటంతో అందరినీ రుయా ఆస్పత్రికి తరలించారు. ఈ నెల 10, 11, 12 తేదీలకు వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్లు జారీ చేస్తామని ప్రకటించిన టిటిడి గురువారం ఉదయం 5 నుంచి ఇస్తామంది దీంతో బుధవారం సాయంత్రం నుంచే టోకెన్ల జారీ కేంద్రాల వద్ద బారులు తీరిన భక్తులు వేలాదిగా తరలి వచ్చారు.టికెట్ల కోసం భక్తులు భారీగా రావడంతో విష్ణునివాసం వద్ద తోపులాట జరగటంతో ఘటన జరిగింది.

# 26లోపు ఇంటర్ సంస్కరణలపై సలహాలు అందించాలి

- 10 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ముడిపడిన అంశం
- ఇతర రాష్ట్రాల్లో ఇంటర్ ఫస్టియర్ పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలిస్తాం
- చాలా ఏళ్లుగా ఇంటర్ విద్యలో సంస్కరణలు జరగలేదు
- విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకే ఈ నిర్ణయం
- ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు మరియు భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా ఇంటర్మీడియేట్ విద్యలో సంస్కరణలు తీసుకురావాలని చూస్తున్నామని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృఎతికా శుక్లా తెలిపారు.. ఇంటర్మీడియేట్ విద్యా మండలి ప్రతిపాదిత విద్యా సంస్కరణలపై బుధవారం తాడేపల్లిలోని ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యదర్శి కృఎతికా శుక్లా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో తీసుకువచ్చే సంస్కరణల ఫలితాలు 10 లక్షల మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన విషయమని అందుకే విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు మరియు భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయన్నారు. ఇందుకు జనవరి 26, 2025 లోవు వారి అభ్యంతరాలను, సూచనలను . మెయిల్ కు చేయాలని, ప్రతిపాదిత సంస్కరణల విధానాలు .. అనే వెబ్ సైట్ లో అందు బాటులో ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మినహా దేశంలోని ఇతర రాష్ట్రాల బోర్డులు ఇంటర్ ఫస్టియర్ పరీక్షల్ని నిర్వహించడం లేదన్నారు. అత్యధిక శాతం ఇంటర్ బోర్డులు, యూనివర్శిటీల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్ని మాత్రమే నిర్వహిస్తున్నారన్నారు. ప్రధానంగా విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకే ఈ నిర్ణయం ఉపయోగపడుతుంది భావిస్తున్నామన్నారు. చాలా ఏళ్లుగా ఇంటర్ విద్యలో సంస్కరణలు జరగలేదన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకి అనుగుణంగా ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు చేపడుతున్నామన్నారు. ఈ క్రమంలోనే ఆయా కళాశాలలు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను ఇంటర్నల్ గా నిర్వహిస్తాయన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం లో 2025-26 విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్సీ సిలబస్ ను ప్రవేశ పెడుతున్నామన్నారు. మొదటి ఏడాది పరీక్షల్ని పరిగణలోకి తీసుకోవడం లేదని, ఆ మార్కుల్నే అర్హతగా పరిగణిస్తున్నారన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఇంటర్మీడియేట్ విద్య సిలబస్ లో గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి సంస్కరణలు జరగలేదన్నారు. అందుకే 4 విధాలుగా వాటిని చేయాలని చూస్తున్నామని అందులో ప్రతిపాదిత సిలబస్ సవరణ, నూతన సబ్జెక్టు కాంబినేషన్ల ప్రతిపాదన, పరీక్షల్లో మార్కుల కేటాయింవు విధానంలో, ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం పరీక్షలపై నిర్ణయం అనే నాలుగు అంశాలు ఉన్నాయన్నారు. గతంలో చేపట్టబడిన సవరణలు సైన్స్ సబ్జెక్టులకు ఫస్ట్ ఇయర్ కు 2012-13లో, సెకండ్ ఇయర్ కు 2013-14 లో, ఆర్ట్స్ సబ్జెక్టులకు 2014-15లో, సెకండ్ ఇయర్ కు 2015-16 లో, లాంగ్వేజెస్ కు 2018-19లో, సెకండ్ ఇయర్ కు 2019-20 లో జరిగినట్లు తెలిపారు. పాఠశాల విద్యా శాఖ 2024-25 విద్యా సంవత్సరం నుండి 10 వ తరగతిలో పాఠ్యవుస్తకాలను ప్రవేశపెట్టారని తదనుగుణంగా 2025-26 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరంలో విద్యాభ్యాసన ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా సాగడానికి పాఠ్యవుస్తకాలను ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన సిలబస్లతో సారూప్యత సాధించడానికి కూడా ప్రస్తుతం అమల్లో ఉన్న సిలబస్ ను సవరించవలసిన అవసరం ఏర్పడుతుందన్నారు. దేశవ్యాప్తంగా 15 కు పైగా రాష్ట్రాల్లో ఇంటర్ విద్యలో పాఠ్య వుస్తకాలను ప్రవేశపెట్టాయన్నారు. విద్యా రంగంలో విశేష అనుభవం కల్గిన విశ్వవిద్యాలయ ఆచార్యులు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు జూనియర్ కళాశాల అధ్యాపకులతో ప్రతి సబ్జెక్టుకు ఒక ఎక్స్ పర్ట్ కమిటీ చొప్పున మొత్తం 14 కమిటీలను ఏర్పాటు చేసి వారి సిఫార్సుల ప్రకారం మార్పులకు ప్రతిపాదించామన్నారు. దేశ వ్యాప్తంగా ఇంటర్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో మార్పులను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. ఇంటర్ ఫస్టియర్ పరీక్షల్ని బోర్డు నిర్ణయించిన సిలబస్, బ్లూ ప్రింట్ ఆధారంగా కాలేజీల్లో అంతర్గతంగా నిర్వహిస్తారన్నారు. ఇంటర్ సెకండియర్ పరీక్షల్ని సెకండియర్ సిలబస్తో మాత్రమే నిర్వహించి ఫలితాలను విడుదల చేస్తారన్నారు.. ఈ ప్రతిపాదనలపై సలహాలు సూచనల్ని 2025 జనవరి 26 లోవు ఇంటర్ బోర్డుకు తెలియచేయాల్సి ఉంటుందన్నారు. ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యావేత్తలు సూచనలు చేయాల్సిందిగా ఇంటర్ బోర్డు కార్యదర్శి కృఎతికా శుక్లా వారిని కోరారు.

# నితిన్ గడ్కరీతో ఏపీ రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి భేటీ

- పలు అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకారం కోరిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- ప్రమాదల నివారణ లో భాగంగా కడప - రాయచోటిలో 4 కిలోమీటర్ల టన్నెల్ ఏర్పాటుకు సర్వం సిద్ధం
- ఇటీవల సమగ్ర నివేదిక సిద్ధం చేసిన కేంద్ర రవాణా బృందం
- నాలుగు లైన్ల టన్నెల్ ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులు రాగానే పనులు చేపట్టేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ప్రాజెక్టు ఆమోదం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : న్యూఢిల్లీలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంపప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీతో ఆయన నివాసంలో సుమారు 45 నిమిషాల పాటు సమావేశమై పలు రవాణా అంశాలపై చర్చించారు. రోడ్డు భద్రతా ప్రమాదల నివారణ లో భాగంగా కడప - రాయచోటిలో 4 కిలోమీటర్ల టన్నెల్ ఏర్పాటుకు సర్వం సిద్ధం కాగా ఇటీవల సమగ్ర నివేదిక కేంద్ర రవాణా బృ ఎందంసిద్ధం చేసిందని, నాలుగు లైన్ల టన్నెల్ ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులు రాగానే పనులు చేపట్టేందుకు కేంద్రం ఆమోదం రూపంలో సహకారం అందివ్వాలని మంత్రి రాంపప్రసాద్ కోరారు. అందులో భాగంగా రాయచోటి లో సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ నిధుల ద్వారా రోడ్ల విస్తరణ గ్రామాల మండలాల కేంద్రాల మరియు జిల్లా హెడ్ క్వార్టర్స్ మధ్య మెరుగైన కనెక్టివిటీ సులువుతరం చేసేందుకు నిధులు మంజూరు చేయాలని, ఎన్ హెచ్ నేషనల్ హైవేస్ లాజిక్ మేనేజ్మెంట్ ప్రాజెక్టును ఆమోదించి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని, కడప నుండి రాయచోటి వరకు 4 లైన్ల రహదారిని మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రాజంపేట - రాయచోటి - కదిరి రహదారి - రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారిగా మెరుగుపరిచేందుకు శాఖపరమైన ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర మంత్రిని రవాణా శాఖ మంత్రి కోరారు.

దీనిపట్ల కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారు స్పందిస్తూ రాష్ట్ర రవాణా అభివృఎద్ధికి పూర్తిగా సహకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

- బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలి
- ఈఎస్ఐ హాస్పిటల్స్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా తీర్చిదిద్దాలి
- ప్రస్తుతం ఇన్సూరెన్స్ పర్సన్స్ 14 లక్షలు నుండి 25 లక్షలు వరకు ఏ విధంగా పెంచేందుకు కృషి చేయాలి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో బుధవారం లేబర్ డిపార్ట్మెంట్ మరియు ఐ.ఎం.ఎస్ డిపార్ట్మెంట్ వారితో రివ్యూ మీటింగ్ ను ఆంధ్రప్రదేశ్ కార్మిక, ఫ్యాక్టరీల, బాయిలర్ల బీమా వైద్యశాఖ శాఖ మంత్రి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న నాలుగు ఈ.ఎస్.ఐ హాస్పిటల్స్ ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఇన్సూరెన్స్ పర్సన్స్ () లను ప్రస్తుతం14.5 లక్షలు ఉన్న ఇన్సూరెన్స్ పర్సన్స్ ను 25 లక్షలు పెరిగే విధంగా కార్మిక శాఖతో సమన్వయం చేసుకొని వారి సంఖ్య పెరిగే విధంగా చూడాలన్నారు. విశాఖపట్నం, రాజమండ్ర, విజయవాడ, తిరుపతి ఈఎస్ఐ హాస్పిటల్స్ లను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గా అభివృఎద్ధి చేయాలి. ప్రస్తుతం ఉన్న హాస్పిటల్స్ డిస్పెన్సరీలు డయాగ్నోస్టిక్ సెంటర్ లను పూర్తిస్థాయిలో పనిచేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా అవసరమైన సిబ్బందిని, పరికరాలు సమకూర్చటంలో తగు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలి. ఈ.ఎస్.ఐ.సి అందించే పనులు పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఎక్కువ ప్రయోజనం పొందుటకు అవసరమైన ప్రతిపాదనలు రెడీ చేయాలి అని సూచించారు. తనిఖీ అధికారులు లేకపోవడం వల్ల ఫ్యాక్టరీలలో, షావుల్లో పనిచేయు కార్మికులకు ఈఎస్ఐ కార్డు నమోదు చేయలేకపోతున్నారు. దీనిపై ప్రత్యేక దృఎష్టి సారించి అవసరమైతే స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల నాకు తణుకు ఎమ్మెల్యే గారు తణుకులో, అలాగే మంత్రి కొలుసు పార్థసారథి గారు నూజివీడులో హాస్పిటల్స్ ఏర్పాటు చేయమని కోరారు.

దానికి అవసరమైన ప్రతిపా దనలు పరిశీలించి నాకు అందజేయాలని తెలిపారు. స్పెషల్ గ్రేడ్ సివిల్ సర్జన్ నుండి క్రింది స్థాయి డాక్టర్ల వరకు మరియు ఇతర ఉద్యోగులకు ప్రమోషన్స్ త్వరగా ఇచ్చేందుకు ప్రతిపాదనలు రెడీ చేయాలన్నారు.


కార్మిక శాఖ విషయానికి వస్తే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో కార్మిక శాఖ పాత్ర చాలా ముఖ్యమైనది. ఇందులో మన అధికారులు చేపట్టిన కార్యక్రమాలు ఏమిటి, వాటి ఫలితాలు ఎలా ఉన్నాయని, ఈ ప్రయోజనాలను ప్రజల్లోకిఎలాతీసుకువెళ్తున్నారుని అధికారు లను ప్రశ్నించారు. అలాగే ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ లో ఎలాంటి పథకాల అమలులో ఉన్నాయి. గత ప్రభుత్వం నిలువుదల చేసిన పథకాల విషయంలో, మనం ఎలాంటి చర్యలు తీసుకోవచ్చునని వాటి ప్రతిపాదన కూడా సిద్ధం చేయాలని కోరారు. చంద్రన్న బీమా మీద విధి విధానాలు త్వరత్వర ఖరారు చేయాలి. అలాగే మార్చి నెల నుండి పెండింగ్ క్లెయిమ్స్ ని కూడా త్వరగా పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలి.

ఏ.ఎల్.ఓ.ఏ.సి.ఎల్. డీ.సి.ఎల్ మరియు ఇతర ఉద్యోగుల ప్రమోషన్లలో డిపిసీ లు త్వరగా జరిపి పూర్తిచేయాలని కంపాశనేట్ అపాయింట్మెంట్స్ ఏమైన ఇవ్వాల్సి ఉంటే వారికి న్యాయం జరిగే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలి. ఈరివ్యూ మీటింగ్ లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణి ప్రసాదు గారు, అడిషనల్ సెక్రటరీ గంధం చంద్రుడు గారు, ఐ ఎం ఎస్ డైరెక్టర్ ఐ ఆర్ టి ఎస్ అంజనేయులు, లేబర్ జాయింట్ కమిషనర్ లు, డిప్యూటీ కమిషనర్లు పాల్గొన్నారు.













# ఏపీతో భుజం..భుజం కలిపి నడుస్తాం

**● ఆశలు..ఆశయాలకు మద్దతుగా ఉంటా...! ● రాష్ట్రాభివృద్ధికి అండగా ఉంటా ● నా ప్రేమాభిమానాలు చూపించే సమయమిది ● రూ. 2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభం ● విశాఖ సభలో ప్రధాని నరేంద్ర మోదీ**



విశాఖపట్నం, జనవరి 8, మేజర్న్యూస్ : ఏపీ ప్రజల ఆశలు...ఆశయాలకు అనుగుణంగా తన మద్దతు ఉంటుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆంధ్రప్రదేశ్లో తొలి పర్యటన సందర్భంగా విశాఖపట్నంలో దాదాపు రూ. 2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను బుధవారం వర్చువల్గా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. సింహాచలం సింహాద్రి నాథుని పేరు చెప్పి విశాఖ వాసుల్లో జోష్ పెంచారు. రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడిరచారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని స్పష్టం చేశారు.

**దేశంలో రెండోది...!**

దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీ రంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. అని ప్రధాని మోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్, మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, కింజరపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్, ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, గంటా శ్రీనివాసరావు, వంశీకృష్ణ, గణబాబు, పల్లా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.











# భవిష్యత్లోనూ ఇదే కాంబినేషన్

**● ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎన్డీఏ గెలుస్తాది**

**● రాసి పెట్టుకోండి...ఢిల్లీలో కూడా అంతే...! ● విశాఖలో ప్రధాని మోదీ సభలో సీఎం చంద్రబాబు**



విశాఖపట్నం, జనవరి 8, మేజర్న్యూస్ : రాష్ట్రానికి ఇవాళ చరిత్రలో మిగిలిపోయే రోజు...ఇలాంటి శుభదినం తన జీవితంలో, రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిదని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్స్లో జరిగిన ప్రధాని మోడీ బహిరంగ సభలో ఆయన కీలక ప్రసంగం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...ఆయన మాటల్లోనే..! విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న రోడ్ షో అదిరిపోయింది. ఈ రోజు మన రాష్ట్రానికి చరిత్రలో మిగిలిపోయే రోజు. ప్రధాని చేతుల మీదుగా రూ.2,08,548 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఇవాళ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశాం. ఇలాంటి శుభదినం నా జీవితంలో, ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా జరిగింది. రాష్ట్రాభివృద్ధిలో అండగా ఉన్న ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. అలాగే చిరకాల వాంఛ అయిన విశాఖ రైల్వే జోన్ కు గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రి ఆశీస్సులతో విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అయ్యాయి. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ కోసం రూ.1877 కోట్ల పెట్టుబడి పెడుతున్నాం. కృష్ణపట్నం వద్ద క్రిష్ సిటీ కోసం రూ.2,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం. రూ.6,177 కోట్లతో ఏడు రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. మూడు రైల్వే ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నాం. ఏడు జాతీయ రహదారులకు ప్రారంభోత్సవం చేస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చి ఏడు నెలలే అయింది. ఎన్నికలయ్యాక మోదీ మొదటిసారిగా రాష్ట్రానికి వచ్చారు. రావడంతోనే రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారంటే... ఆంధ్ర రాష్ట్రమంతా వినిపించేలా గట్టిగా చప్పట్లు కొట్టి ఆయనను అభినందించాలి. అనునిత్యం అండగా నిలుస్తూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్న వ్యక్తి నరేంద్ర మోదీ. మోదీ అభిమానం ఉత్తరాదికే పరిమితం అని కొందరు మాట్లాడుతున్నారు... కానీ దేశం, ప్రపంచం మొత్తం మెచ్చే నాయకుడు ప్రధాని మోదీ. మొన్నటి ఎన్నికల్లో మోదీ, మిత్రుడు పవన్ కల్యాణ్, నేను కలిశాం. నేను నాలుగున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నాను. కానీ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ కూడా ఇంత భారీ స్థాయిలో గెలవలేదు. 93 శాతం స్ట్రయిక్ రేట్, 57 శాతం ఓట్లేశారు, 175కి 164 సీట్లు గెలిచాం. 25కి 21 పార్లమెంటు సీట్లు గెలిచాం. భవిష్యత్తులో ఎప్పుడూ కూడా ఏపీలో ఈ కాంబినేషన్ ఉంటుంది... దేశ రాజకీయాల్లో మోదీనే ప్రధానిగా ఉంటారు. ఇటీవల హర్యానాలో, మహారాష్ట్రలో ఎన్నికలు జరిగాయి... ఈ రెండు చోట్ల ఎన్డీయే కూటమి తిరుగులేని విజయం సాధించింది. రేపు ఢల్లీ ఎన్నికలు వస్తున్నాయి.... రాసిపెట్టుకోండి.... ఢల్లీలో గెలవబోయేది ఎన్డీయే. దానికి కారణం నరేంద్ర మోదీ. దేశం కోసం పనిచేస్తే ప్రజలందరూ వెంట నిలుస్తారు. ఇందుకు ఇవాళ్టి సభలో మోదీ మోదీ నినాదాలే అందుకు నిదర్శనం. సంస్కరణలు, సుపరిపాలనతో దేశాన్ని మోదీ ముందుకు తీసుకువెళుతున్నారు. పీఎం కిసాన్ కింద రైతులకు ఏడాది రూ.6 వేలు ఇస్తున్నారు. కొవిడ్ సమయంలో ప్రారంభించిన రూ.5 కేజీల బియ్యం పథకాన్ని ఇవాళ కూడా కొనసాగిస్తున్నారు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, గతి శక్తి వంటి విప్లవాత్మక కార్యక్రమాలతో దేశాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. ఇళ్లు లేని కోట్లాది పేదలకు ఇళ్లు కట్టించారు. జనవరి 1న ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి నేను రైతులతోనే ఉంటాను అని చెప్పిన వ్యక్తి నరేంద్ర మోదీ. నాలుగు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా పీఎం ఫసల్ బీమా పథకం అమలు చేస్తున్నారు. రూ.3,850 కోట్లతో ఎరువుల సబ్సిడీ కొనసాగించాలని క్యాబినెట్ లో నిర్ణయించారు. పేదల కోసం పీఎం సూర్యఘర్, కుసుమ్ వంటి పథకాలు తీసుకువచ్చారు. ఎవరి ఇంటిపై వారే సౌర శక్తిని ఉపయోగించుకుని కరెంటు తయారుచేసుకునే పథకాలు ఇవి. భవిష్యత్తులో కరెంటు చార్జీల భారం లేకుండా పేదలకు అండగా నిలిచే పథకాలు తీసుకువచ్చారు. ఇవన్నీ ఏడు నెలల్లో చేయగలిగారు. వారి విధానం... సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్... ఇదే నినాదంతో ముందుకు వెళుతున్నారు. 2014లో భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉంటే, ఇప్పుడు ఐదో స్థానంలో ఉంది. 2029కి మూడో స్థానంలోకి వచ్చే భారతదేశం... 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థికవ్యవస్థగా ఎదుగుతుంది. ఇది వేరేవాళ్లకు సాధ్యం కాదు... ఒక్క నరేంద్ర మోదీకే సాధ్యం. మన రాష్ట్రానికి వస్తే... విభజన జరిగినప్పుడు న్యాయం జరగలేదని చెప్పి, న్యాయం చేయాలని చర్యలు తీసుకున్న వ్యక్తి మోదీ. పోలవరం పూర్తి కావాలంటే తెలంగాణలోని ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వాలని చెప్పి, ఆ ఏడు మండలాలు ఇచ్చిన తర్వాతే పార్లమెంటు సమావేశాలు పెట్టిన వ్యక్తి మోదీ. 2014-19లో ఐఐటీ, ఐఐఎం, నిట్, ఎయిమ్స్, ట్రైబల్ వర్సిటీ, సెంట్రల్ వర్సిటీ... ఇవన్నీ నరేంద్ర మోదీ నాయకత్వంలోనే వచ్చాయి. ఏపీలో అనేక పథకాలు తీసుకువచ్చాం. త్వరలోనే మెగా డీఎస్సీ ఇంటర్వ్యూలకు పిలుస్తాం. ఇవన్నీ కాకుండా సూపర్ సిక్స్ హామీలన్నీ పూర్తి చేసే బాధ్యత ఎన్డీయే సర్కారు తీసుకుంటుంది. సమస్యలు ఉన్నాయి, కష్టాలు ఉన్నాయి... అన్నింటినీ అధిగమిస్తాం. అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కూడా సుపరిపాలనతో ముందుకు తీసుకెళతాం. రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అటు కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ మన బ్రాండ్ ఇమేజి పెంచుకుంటున్నాం. దేశానికి ముంబయి ఎలా ఆర్థిక రాజధానిగా ఉందో, విశాఖ మన రాష్ట్రానికి ఆర్థిక రాజధాని. ఇవాళ అరకు కాఫీ వరల్డ్ ఫేమస్ అయిందంటే మన ప్రధాని చూపించిన చొరవే కారణం. మోదీ సర్... మీరే నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తి. నాడు అమరావతికి మీరు శంకుస్థాపన చేశారు. ఆనాడు ఎక్కడ అమరావతి ఆగిపోయిందో అక్కడ్నుంచే ముందుకు తీసుకెళుతున్నాం. కలను నిజం చేస్తాం అని చంద్రబాబు వివరించారు.

# ప్రజలు ఎన్డీఏ కూటమిని నమ్మారు.. దానిని నిలుపుకుంటాం

**● ఐదేళ్ల చీకటి పాలన నుంచి వెలుగు వైపు అడుగులు వేస్తున్నాం ● ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణిస్తోంది ● ఒకేసారి రూ. 2 లక్షల కోట్ల పైచిలుకు పెట్టుబడులు వచ్చాయి ● ఏడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు ● మోడీ నిర్దేశకత్వంలో, చంద్రబాబు నాయకత్వంలో ముందుకు వెళ్తాం ● మోడీ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలను ఏకతాటిపై నడిపిస్తున్నారు ● విశాఖపట్నం బహిరంగ సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



'అభివృద్ధికి ఆస్కారమే లేని ఆంధ్రప్రదేశ్ నుంచి.. అభివృద్ధి పుష్కలమైన ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి మేమంతా కష్టపడి పని చేస్తున్నాం. గత ఐదేళ్ల చీకటి రోజుల నుంచి, అరాచక పాలన నుంచి మళ్లీ వెలుగు రేఖలు రాష్ట్రంలో వ్యాపించడానికి అడుగులు వేస్తున్నాం. దీనిలో భాగమే రాష్ట్రానికి ఒకేసారి రూ. 2.10 లక్షల కోట్ల పెట్టుబడులు, సుమారు ఏడున్నర లక్షల మందికి ఉపాధి కల్పించే మార్గాలను గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి సహకారంతో తీసుకువచ్చాం. ఈ నిరంతర అభివృద్ధి యజ్ఞం కొనసాగాలి. ఎన్డీఏ కూటమిపై ప్రజలంతా ఉంచిన నమ్మకాన్ని నిలుపుకొంటూ వారికి మరింత అండగా నిలుస్తామ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. గత ఐదేళ్ల అరాచక, అభివృద్ధిరహిత పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ మళ్లీ కొత్తగా తన ప్రయాణాన్ని అభివృద్ధి పథంలో మొదలుపెట్టబోతుందని చెప్పారు. బుధవారం విశాఖపట్నం వేదికగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు రాష్ట్రవ్యాప్తంగా రూ. 2.08 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పూర్తయిన పలు జాతీయ రహదారులు, ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్శిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆశేష జనవాహినిని ఉద్దేశించి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగిస్తూ సదుద్దేశం.. సదాశయం లేకుండా ఒకరు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడిచినా అది నిరర్థక నడకగా చరిత్రలో మిగిలిపోతుంది. ఒక సదాశయం.. సత్సంకల్పంతో ఇంకొకకరు కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు ప్రజలతో మమేకమై వారందర్నీ ఏకతాటిపై నడిపిస్తే అది ఆత్మ నిర్భర్ భారత్ అవుతుంది. అదే కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు ప్రజలకు వారి పరిసరాల శుభ్రత, బాధ్యత తెలియజేస్తే అది స్వచ్ఛ భారత్ అవుతుంది. అదే కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు ప్రజల గుండెల్లో దేశభక్తి, ధైర్యసాహసాలు నింపితే అది పటిష్టమైన, బలిష్టమైన భారత్ అవుతుంది. అది ఒక రోజున అఖండ భారత్ గా వర్ధిల్లుతుంది. ఒక బలమైన భారత్ కోసం, దృఢమైన దేశం కోసం, జగత్ అంతా వసుధైక కుటుంబం అనే భావన కోసం నాలుగున్నర దశాబ్దాలుగా పరితపిస్తూ, పరిశ్రమిస్తూ.. ఆ క్రమంలో ఎదురైన ప్రతి పరాజయాన్ని, ప్రతి అవమానాన్ని నవ్వుతూ స్వీకరిస్తూ.. వాటినే విజయానికి ఇంధనంగా వాడుకుంటూ.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ.. భారత దేశాన్ని ప్రపంచంలోనే మూడవ బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా నడిపిస్తున్న ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి నా తరపున, ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున నమస్కారాలు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలను అభివృద్ధిపదంలో నడిపిస్తున్న దార్శనికులు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి నమస్కారాలు. ఎన్డీఏ కూటమికి ఓటు వేసి 164 అసెంబ్లీ స్థానాలు, 21 పార్లమెంటు స్థానాలు కట్టబెట్టిన ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక నమస్కారాలు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వాన్ని నమ్మారు. నిలబడ్డారు. అలా నిలబడినందుకు గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సారథ్యంలో ఈ రోజున ఈ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరుగుతున్నాయి. దక్షిణ కోస్తా రైల్వే జోన్, కృష్ణపట్నం ఇండస్ట్రియల్ పార్క్, గ్రీన్ హైడ్రోజన్ హబ్, అనకాపల్లి బల్క్ డ్రగ్ పార్క్, ఆరు కొత్త రైల్వే ప్రాజెక్టులు మొత్తం కలిపి రాష్ట్రానికి రూ. 2 లక్షల పది వేల కోట్ల పెట్టుబడులు, ఏడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.

అభివృద్ధిలో అందరికీ సమాన వాటా శ్రీ మోదీ గారి సంకల్పం

అవినీతితో కూరుకుపోయి ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు లేక రాష్ట్రం విలవిల్లాడుతున్న సమయంలో ప్రజలు కూటమికి అండగా నిలబడ్డారు. అందుకే ఈ రోజున రూ. రెండు లక్షల కోట్ల పైచిలుకు పెట్టుబడులతో ఏడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. ఇవి కాకుండా కొత్త హైవేల నిర్మాణం, విస్తరణ, రాజధాని అమరావతికి పెట్టుబడులు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి ఇచ్చారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ 24 గంటలు తాగునీరు ఇవ్వాలన్న తపన గౌరవ ప్రధాన మంత్రి గారిది.

# ప్రధాని మోడీ శ్రీకారం చుట్టిన ప్రాజెక్టులు ఇవే

1200 ఎకరాల్లో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టును గంగవరం పోర్టు సమీపంలో దాదాపు 1200 ఎకరాల్లో నిర్మించనున్నారు. దీని ఖరీదు రూ. 1.85 లక్షల కోట్లు. దీని ద్వారా 20 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని అభివృద్ధి చేయనున్నారు. దీంతో మరిన్ని అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో కలిసి ప్రధాన మోదీ శ్రీకారం చుట్టారు.

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశాఖ పర్యటనలో ఘన స్వాగతం లభించింది. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ ఒకే వాహనంపై సిరిపురం కూడలి నుంచి ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వరకు రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో అడుగడుగునా పూలు చల్లుతూ స్థానికులు ఘనస్వాగతం పలికారు. మోదీ, చంద్రబాబు, పవన్ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.ర్యాలీ అనంతరం ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ మైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే మా ధ్యేయమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక్కడి ప్రజలకు సేవ చేయాలనేది మా సంకల్పమన్నారు.

2024లో వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా రూ.2.85 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన,



ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా పూడిమడ్కలో నిర్మిస్తున్న గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేశారు. అభివృద్ధి ప్రాజెక్టుల కింద 300 ఎకరాల్లో 25 పారిశ్రామిక తయారీ యూనిట్లు నిర్మించనున్నారు. దీంతో పాటు రోడ్లు, పారిశ్రామిక కేంద్రం, పోర్టు, కెమికల్ స్టోరేజీ వంటి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.

1200 ఎకరాల్లో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టును గంగవరం పోర్టు సమీపంలో దాదాపు 1200 ఎకరాల్లో నిర్మించనున్నారు. దీని ఖరీదు రూ.1.85 లక్షల కోట్లు. దీని ద్వారా 20 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ ప్రతిరోజూ 1500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుంది. గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ మిథనాల్ మరియు యూరియాతో సహా ఆకుపచ్చ రసాయనాలు కూడా ఉత్పత్తి చేయడం జరుగుతుంది. దీంతో పాటు మరిన్ని ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు.

**ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శ్రీకారం:**

రూ.1518 కోట్లతో 2500 ఎకరాల స్థలంలో నిర్మించిన కృష్ణపట్నం ఇండస్ట్రియల్ హబ్ను ప్రధాని ప్రారంభించారు. దీంతో 50 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.నక్కపల్లిలో రూ.1,877 కోట్లతో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశారు. 2002 ఎకరాల స్థలంలో రూ.1,1542 కోట్లతో దీన్ని నిర్మించనున్నారు. దీని వల్ల 54 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా.తిరుపతి జిల్లాలో చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాజెక్ట్ కింద గ్రీన్ ఫీల్డ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని నిర్మించనున్నారు. దీనివల్ల రాష్ట్రంలో రూ.1,0500 కోట్ల పెట్టుబడులు వస్తాయని, లక్ష మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా.రూ.19,500 కోట్ల వ్యయంతో రైల్వే, రోడ్డు ప్రాజెక్టులకు కూడా ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.గుంటూరు, బీబీనగర్, గూటి, పెండేకల్లు మధ్య రైల్వే డబ్లింగ్ పనులకు శంకుస్థాపన చేశారు.

Muthoot Finance

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

GSTN - 37AABCT0343B1ZX

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **16.01.2025,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 21.01.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం: 22-4-23, లాలాపేట్, పాత బస్ స్టాండ్, నక్షత్ర ఫ్యాషన్స్ పక్కన, గుంటూర్-522003 (గుంటూర్ జిల్లా) (3489)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- అమరావతి(AP)(4548)- MSL- 8158, 8261, చెరుకుపల్లి(AP)(3353)- MHL- 2560, గుజ్జనగుండ్ల(AP)(5052)- MSL- 4225, MHL- 2222, గుంటూరు-అమరావతి రోడ్(3650)- MSL- 18738, గుంటూరు(0526)- MSL- 47404, గుంటూరు-పట్టాభిపురం(2014)- MSL- 21422, కారెంపూడి(AP)(5104)- MSL- 1889, 1893, క్రోసూర్(AP)(5093)- MSL- 1496, 1628, 1968, మంగళ దాస్ నగర్(AP)(5092)- BTB- 27, నరసరావుపేట-పల్నాడు బస్టాండ్(2670)- MHL- 2622, పిడుగురాళ్ల(1981)- MHL- 2475, సత్తెనపల్లి(0714)- MSL- 21629, 21741, 21774, 21845, 21858, MHL- 2269, తెనాలి(0528)- MSL- 30744,

**2వ వేలం తేదీ : 21.01.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం. 56-11-4, 1వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ పైన, బందర్ రోడ్, విజయవాడ-పటమట, కృష్ణా-520010 (కృష్ణా జిల్లా) (9017)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- చల్లపల్లి(1994)- MSL- 22164, 23552, MHL- 1419,

గమనిక:- వేలం వేసే తేదీ (16.01.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : గుంటూరు
Date : 09.01.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

సూర్య
విజయవాడ
గురువారం
9 జనవరి 2025



# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## వీర ప్రతాపం చూపిన బుమ్రా!

ఇటీవల ఆస్ట్రేలియాతో వారి స్వంత గడ్డపై జరిగిన సిరీస్ లో మన భారత జట్టు 2 – 1 తేడాతో టెస్ట్ సిరీస్ ఓడిపోయినప్పటికి భారత పేస్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా మాత్రం తన అసాధారణ బౌలింగ్ ప్రతిభతో ' ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ ' గా నిలువడం ఎంతైనా హర్షణీయం.దీంతో ఈ ఐదు టెస్టు మ్యాచ్ ల సిరీస్ లో విదేశీ గడ్డపై ఒక సిరీస్ లో అత్యధిక వికెట్లు తీసిన ఏకైక భారత బౌలర్ గా బుమ్రా విశేష ఖ్యాతి నార్జించాడు.ముఖ్యంగా ఈ సిరీస్ లో 908 బంతులేసిన బుమ్రా ఒక్కడే 32 వికెట్లు తీయగా,మిగతా బౌలర్లంతా కలిపి 2814 బంతుల్లో కేవలం 48 వికెట్లు మాత్రమే పడగొట్ట గలిగారు అంటే బుమ్రా ఏ స్థాయిలో ఈ టెస్ట్ సిరీస్ లో చెలరేగిపోయాడో మనం ఇట్టే ఊహించవచ్చు.అంతేకాదు ఎందరో గొప్ప బౌలర్ల కు సాధ్యం కానీ రీతిలో 20 కంటే తక్కువ సగటుతో 200 వికెట్ల మైలురాయిని దాటి అందరి చేత శెభాష్ అనిపించుకున్నాడు బుమ్రా. అంతేకాదు ఈ సిరీస్ లో బుమ్రా బౌలింగ్ సగటు 13.06 కాగా,మిగిలిన బౌలర్ల సగటు కేవలం 34.82 మాత్రమే అంటే బుమ్రా ఏ స్థాయిలో ఈ సిరీస్ లో తన వీర ప్రతాపం చూపించాడో మనకు చాలా చక్కగా అవగతమవుతున్నది అనే మాట సత్య దూరం కాదు.ఇక ఈ సిరీస్ లో మన భారత పేస్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా యొక్క బౌలింగ్ నైపుణ్యం గురించి ఒక్కసారి విశ్లేషించాల్సి వస్తే ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖ్వాజా అయితే బుమ్రా బౌలింగ్ లో 112 బంతులు ఎదుర్కొని కేవలం 33 పరుగులు చేసి 6 సార్లు అవుటయ్యాడంటే బుమ్రా బౌలింగ్ దాటికి ఏ స్థాయిలో ఆ బ్యాట్స్ మ్యాన్ తీవ్ర ఇక్కట్ల పాలయ్యాడో అనే విషయంలో మనం ఒక అవగాహనకు రావొచ్చు.అదేమాదిరి మిగతా ఆసీస్ జట్టు బ్యాట్స్ మ్యాన్ లలో మెక్ స్వీని,హెడ్ సైతం చెరో నాలుగు సార్లు,టాప్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ 3 సార్లు బుమ్రా బౌలింగ్ దాటికి వెనుదిరిగారు లేదా తోక ముడిచారు అంటే జస్ ప్రీత్ బుమ్రా ఈ సిరీస్ లో ఎంతటి టాప్ క్లాస్ బౌలింగ్ ప్రదర్శించాడో మనం తుచగా ఊహించవచ్చు.ఇక వీరంతా బుమ్రా బౌలింగ్ లో ఎలా అవుట్ అయ్యారు అంటే అయితే క్లీన్ బౌల్డ్ లేదా ఎల్బీ డబ్ల్యూ లేదంటే కాస్త డ్రైవ్ కోసం ప్రయత్నిస్తే కీపర్ కు లేదా స్లిప్ లో క్యాచ్,అంతకుమించి ఏ ఒక్క బ్యాటర్ కూడా ఒక్కసారైనా బుమ్రా బౌలింగ్ లో నేరుగా షాట్ ఆడే సాహసం చేయలేదు అంటే వారు ఖచ్చితం గా బుమ్రా బౌలింగ్ దాటికి ఒకింత భయాందోళనకు, ఒత్తిడికి లోను అయినట్లే అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.

ఏదిఏమైన అత్యంత అనుకూలంగా కనిపించిన సిడ్నీ పిచ్ పై రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్ చేయకపోవడమే భారత జట్టు విజయావకాశాలను చాలా దారుణంగా దెబ్బ తీసింది అనేది జగమెరిగిన ఓ కఠోర వాస్తవం.అంతేకాదు ఈ టెస్ట్ సిరీస్ లో బుమ్రా ఏకంగా 151.2 ఓవర్లు బౌలింగ్ చేయడం,భారత జట్టు వేసిన ఓవర్లలో ఇది 24.4 శాతం కాగా, భారత జట్టు పడగొట్టిన మొత్తం వికెట్లలో 40 శాతం బుమ్రానే పడగొట్టడం ఓ చెప్పుకోదగ్గ గొప్ప విశేషమే మరీ.ఏమైనా ప్రస్తుతం బుమ్రా వెన్నునొప్పితో బాధపడుతున్న నేపథ్యంలో తన మీద ఎక్కువ భారం వేయకుండా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరత,బాధ్యత భారత క్రికెట్ పై ఎంతైనా ఉంది. అంతకుమించి కెప్టెన్ రోహిత్ శర్మ సెలవిచ్చినట్లు బుమ్రా అద్భుత ఫామ్ తో చెలరేగిపోతున్న సమయంలో దానిని అత్యంత సమర్థవంతంగా వాడుకోవడం కూడా భారత క్రికెట్ జట్టుకు అత్యంత అవశ్యకం,లాభదాయకం అనే మాటలో ఎంతో వాస్తవం దాగి వుంది. అన్నింటికిమించి జస్ ప్రీత్ బుమ్రా వెన్నునొప్పి తీవ్రత నుంచి అతి త్వరగా కోలుకుంటే మాత్రం ఫిబ్రవరి – మార్చి సమయంలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ వంటి మెగా టోర్నీ లో భారత క్రికెట్ జట్టు విజయావకాశాలు అత్యంత మెరుగ్గా ఉంటాయి అనే మాట అక్షర సత్యం. హ్యాట్సాఫ్ టూ జస్ ప్రీత్ బుమ్రా!జయ జయ హెూ టీం ఇండియా

## ఏదో వైరస్ వస్తుందని భయం ఎందుకు ?

నాలుగురోజులనుండి ఎదో చైనా వైరస్ మనదేశంలోకి వచ్చిందని జనం భయపడుతున్నారు. మనకుభయం ఏల ? భయంకరమైన కారోననే రూపాయి ఖర్చులేకుండా చిటికెలతో , ప్లేట్లతో మోడీగారు పారద్రోలాడుకదా ! స్వరూపనంద రాజశ్యామల యాగంతో కరోనని తన్నితరిమేసాడు కదా ! ఇంట్లోకూర్చొని నెయ్యితో సూర్య మంత్రయజ్ఞం చేస్తేపోతుందని ఎవడొ కాకినాడ పీఠాధిపతి ( ఈమధ్య హిందూపుర్నుండి అసెంబ్లీకి పోటీచేసిఓడిపోయాడు ) కూడా కారోనని తరిమేశాడు కదా ! ఇంకా రాకరకాలబాబాలు , స్వాములూ , యోగులు ఏవేవో మంత్రాలుమహిమాలతో కరోనాకి గట్టి బుద్దిచెప్పారుకదా ! మన మంత్రాలతో మహిమలతో , య్జ ప్రార్థనలతో అంతపెద్ద కరోనని దేశము లోనుండి పారద్రోలాగా !! ఆఫ్టాల్ చైనావైరస్ ఒక లెక్కా ! అబ్బో మనకి సర్వరోగనివారిణి కల్వరి అయిల్ ఉంది మరచిపోయారా ! అయ్యో సర్వరోగాలు నివారణకు రాందేవ్ బాబా యోగాఉన్నది. ఇంకామనకు భయమెలా !! ఎంతమంది పాస్టర్లు ఉన్నారు ? ఎంతమంది బాబాలు ఉన్నారు ? ఎంతమంది మాతలు ఉన్నారు ? ఎంతమంది పీఠాధిపతులు ఉన్నారు ? ఈమద్యనే నూతనపార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి మోడీ పిలిచిన వందమంది భేతాళమాంత్రికులు ఉన్నారు ? ఇంకా అయ్యప్పలు , తిరపతి వెంకన్నలు , అయోధ్యరామయ్యలు , విజయవాడ మేరీ మాతలు , కనకదుర్గమ్మలు , ఇంతమంది ఉండంగా చైనా వైరస్ మనలను ఏమిచేస్తుంది ? భయమేవలదు.


. నార్నెవెంకటసుబ్బయ్య , 9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఈ జీవోలు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు అనుకూలమా? ప్రతికూలమా?

- వివాదాస్పదంగా మారిన జీవో 29 జీవో 96 లు
- ఎస్టీ రిజర్వేషన్ల పెంపు జీవో 130 పై కూడా హైకోర్టులో పిటిషన్ దాఖలు
- జీవో 29 వివాదం ఇప్పుడు మళ్లీ సుప్రీంకోర్టుకు చేరిన వైనం
- సామాజిక రిజర్వేషన్లు 50% దాటకూడదనేది నిబంధన
- రాజ్యాంగ నిపుణుల సలహాలతో సత్వరమే పరిష్కారం చూపాలని వినతులు




భాస్కర్ యలకంటి
891946488

ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అమలు చేయడానికి వీలుగా ప్రభుత్వాలు జీవో లను విడుదల చేయడం పరిపాటి. అవే జీవో లు రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే న్యాయస్థానాలు జోక్యం చేసుకొని వాటిని రద్దుచేసి రాజ్యాంగ పరిరక్షకులుగా నిలుస్తున్నాయి. గ్రూప్ -1 నియామక ప్రక్రియలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 29 తో పాటు వికలాంగుల రిజర్వేషన్లను అమలుకు గాను తెచ్చిన జీవో 96 లు వివాదాస్పదంగా మారాయి. అట్లే గత ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్ల పెంపు విషయంలో తీసుకువచ్చిన జీవో 130 పై కూడా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయబడింది. జీవో 29 మరియు జీవో 96 విషయంలో విచారణ చేపట్టిన హైకోర్టు పూర్తిస్థాయిలో సమగ్ర పరిశీలన చేయకుండానే ఆలస్యం అనే కారణంతో ఆ పిటిషన్లను కొట్టి వేయడం విస్మయాన్ని కలిగిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా ఇప్పటికే జీవో 130 మీద వెలువర్చాల్సిన ఏదో ఒక తీర్పు వాయిదాల పర్వంగా మారిందని రాజ్యాంగ నిపుణులు పెదవి విరుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ జీవో ల రాజ్యాంగ నిబద్ధతను పరిశీలిద్దాం!

2022 లో వేసిన గ్రూప్-1 నోటిఫికేషన్ లో రిజర్వేషన్ల వారీగా కేటాయింపు చేయబడ్డ పోస్టులను భర్తీ చేయుటకు జీవో 55 తెచ్చారు. వివిధ అనివార్య కారణాలవల్ల ఆ నోటిఫికేషన్ ను రద్దు చేసి 2024 ఫిబ్రవరిలో కొత్త నోటిఫికేషన్ ఇచ్చారు. దానిలో పేర్కొన్న జీవో 29 ద్వారా ప్రిలిమ్స్ స్థాయిలో రిజర్వేషన్లను పాటించకుండా కేటాయింపు చేయబడ్డ పోస్టులకు తగిన అభ్యర్థులు లేనప్పుడు ఆయా రిజర్వేషన్ అభ్యర్థులను అదనంగా మెయిన్స్ కు ఎంపిక చేశారు. అంటే ఓపెన్ కేటగిరీలో అర్హత సాధించిన రిజర్వేషన్ అభ్యర్థులు ఓపెన్ కేటగిరి అభ్యర్థులుగా కాకుండా రిజర్వేషన్ అభ్యర్థులుగానే పరిగణించబడ్డారు. కానీ సౌరవ్ యాదవ్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఇది చెల్లుబాటు కాదు. కానీ ప్రభుత్వ వర్గాలు మాత్రం చివరి ఎంపిక ప్రక్రియలోనే రిజర్వేషన్లను పాటిస్తామని కోర్టుకు విన్నవిస్తూ రావడం జరిగింది. అన్ని స్థాయిలలో రిజర్వేషన్లను అమలు చేయాలని దీపేందర్ యాదవ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దీని ప్రకారం ప్రభుత్వ వాదనను నిర్ద్వందంగా తోసి పుచ్చ వచ్చు. కానీ ఇవేవీ పరిశీలించని హైకోర్టు డివిజన్ బెంచ్ జీవో 29 మీద దాఖలైన వివిధ పిటిషన్ల ను కొట్టి వేసింది. దీంతో ఆ జీవో 29 వివాదం ఇప్పుడు మళ్లీ సుప్రీంకోర్టుకు చేరింది. అత్యున్నత న్యాయస్థానం అందులోనూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనానికి వెళుతుండడం వల్ల ఈ కేసు ప్రాధాన్యతను సంతరించుకున్నది. సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పు దేశవ్యాప్తంగా వర్తించడమే కాకుండా రిజర్వేషన్ ప్రక్రియమైన పెను ప్రభావాన్ని చూపనున్నదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

మహిళా రిజర్వేషన్లతో పాటు స్పోర్ట్స్ కోటాను, వికలాంగుల కోటాను కూడా హారిజాంటల్ గానే భర్తీ చేయాలని 2007 లో రాజేష్ కుమార్ దారియ కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువర్చింది. తెలంగాణ ప్రభుత్వం వివిధ ఉద్యోగాల భర్తీలో భాగంగా వికలాంగుల కోటాను అమలుపరిచే ఉద్దేశంతో జీవో 96 తెచ్చింది. దీని ప్రకారం, వికలాంగుల కోటా భర్తీ విధానం హారిజాంటల్ గా కాకుండా వర్టికల్ గా ఉన్నది. ఇది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా ఉన్నది. ఇట్టి విషయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ సైతం హైకోర్టు డివిజన్ బెంచ్ లో డిస్మిస్ కావడంలో ఆంతర్యం ఏమిటని న్యాయ నిపుణులు ఇతరులు ప్రశ్నిస్తున్నారు. 2022లో వెలువడ్డ అన్ని నోటిఫికేషన్లలో మహిళా రిజర్వేషన్లను కూడా వర్టికల్ గానే ఇచ్చినప్పటికీ రాజేష్ కుమార్ దారియా కేసులో ఇచ్చిన తీర్పు మేరకు ఆ రిజర్వేషన్లను వర్టికల్ గా కాకుండా హారిజంటల్ గా మార్చారు. అదే సమయంలో వికలాంగుల కోటాను కూడా హారిజంటల్ గానే భర్తీ చేయవలసి ఉన్ననూ జీవో 96 ద్వారా వర్టికల్ విధానంలోనే అమలుపరుస్తున్నారు.

ఇక ఎస్టీ రిజర్వేషన్ పెంపు కొరకు తెచ్చిన జీవో 130 కూడా వివాదాస్పదంగా మారింది. ఎస్టీ రిజర్వేషన్ పెంపు ప్రక్రియ పార్లమెంటు సవరణ అనంతరం రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువడ్డ తరువాత మాత్రమే అమలకు నోచుకుంటుంది. అంతేకాకుండా ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సామాజిక రిజర్వేషన్లు 50% దాటకూడదనేది నిబంధన. 6% నుండి 10% కు ఎస్టీ రిజర్వేషన్ ను పెంచడం ద్వారా 50% కోటా దాటుతున్నది. రిజర్వేషన్ పెంపు ప్రక్రియ అనేది జీవో ద్వారా సాధ్యం కాదనేది అటు రాజ్యాంగ నిపుణులు ఇటు న్యాయ కోవిదులు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో జీవో 130 మీద దాఖలైన పిటిషన్ ను శీఘ్రగతిన తేల్చాల్సిన ఆవశ్యకత ఉన్నదని పలువురు అభిప్రాయపడుతున్నారు. హైకోర్టులో దాఖలైన ఈ పిటిషన్ దాదాపు సంవత్సరం కాలం పాటు వాయిదాలతోనే సాగిపోతూనే ఉన్నది. ఇలాంటి సున్నితమైన కేసుల విషయంలో సుప్రీంకోర్టు వెలువర్చిన తీర్పులను పరిశీలించడంతో పాటు, రాజ్యాంగ నిపుణుల సలహాలను తీసుకొని సత్వరమే పరిష్కారం చూపాలని అభ్యర్థులు ఆశిస్తున్నారు.

పైన పేర్కొన్న జీవో లపై దాఖలైన పలు పిటిషన్లను కోర్టులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి సమగ్ర అధ్యయనం చేసి "రూల్ ఆఫ్ రిజర్వేషన్"కు అనుకూలంగా ఉన్నాయా? లేక ప్రతికూలంగా ఉన్నాయా? అనే విషయాన్ని తేల్చుతూ విరుద్ధంగా ఉన్న వాటిని కొట్టివేసి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ప్రక్రియను రక్షించాలని కోరుతున్నారు. ఆ గురుతర బాధ్యత న్యాయ స్థానాలపై ఉన్నదని, సామాన్యునికి సైతం న్యాయవ్యవస్థ బాసటగా నిలుస్తూ విశ్వాసాన్ని పాదుగొలుపుతుందని అటు ఉద్యోగార్థులు, ఇటు న్యాయ నిపుణులు రాజ్యాంగ పరిరక్షకులు ఆశిస్తున్నారు.

# మేధో వలసతో దేశాభివృద్ధి కుంటుపడుతోందా !

- 09 జనవరి ప్రవాసీ భారతీయుల దినోత్సవం
- 'వికసిత్ భారత్' లక్ష్యానికి ఊతం ఇస్తున్న ప్రవాసీ భారతీయులు
- మేధో వలసకు పర్యాయపదంగా నిలుస్తున్న భారతం
- తమ జన్మభూమి అభివృద్ధికి వినియోగించడాన్ని ప్రోత్సహించడం కర్తవ్యం
- దేశంలో పెట్టుబడులు పెట్టి దేశాభివృద్ధికి చేయూతనివ్వడం సాగాలి నిరంతరం




డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

09 జనవరి 1915న ప్రవాసీ భారతీయుడైన మహాత్మాగాంధీ దక్షిణ ఆఫ్రికా నుంచి తిరిగి తన జన్మ భూమికి చేరిన రోజుకు గుర్తుగా ప్రతి ఏట 09 జనవరిన "ప్రవాసీ భారతీయుల దినోత్సవం లేదా ప్రవాసీ భారతీయ దివస్ లేదా నాన్-రెసిడెంట్ ఇండియన్స్ డే"గా 2003 నుంచి పాటించడం జరుతున్నది. ప్రవాసీ భారతీయుల నైపుణ్యాలు, మేధస్సు, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం, సంపదలను తమ జన్మభూమి అభివృద్ధికి వినియోగించడాన్ని ప్రోత్సహించడం, ప్రవాసాలను సాదరంగా ఆహ్వానించడం, భారత అభివృద్ధికి కృషి చేసిన ప్రవాసీలను సన్మానించడం లాంటి అంశాలను చర్చించే వేదికగా ప్రవాసీ భారతీయుల దినోత్సవం ఉపయోగపడుతున్నది. ప్రవాసీ భారతీయ దివస్ నేపథ్యంలో న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రిత్వ శాఖ "వికసిత్ భారత్ సాధనకు ప్రవాసీ భారతీయుల పాత్ర" అనబడే ప్రత్యేక సదస్సును 07 – 09 జనవరి వరకు నిర్వహించడం కూడా కొనసాగుతున్నది.

ప్రవాసీ భారతీయులతో పాటు భారతీయ మూలాలు కలిగిన వ్యక్తులు (పరసన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్, పిఐఓ) కూడా భారత దేశంలో పెట్టుబడులు పెట్టి దేశాభివృద్ధికి చేయూతనివ్వడం నిరంతరం కొనసాగాలని ప్రభుత్వం, పౌర సమాజం కోరుకుంటున్నది. సంస్కృతులు, వాణిజ్యం, టెక్నాలజీ, ఇన్నొవేషన్, సృజన మెండుగా ఉన్న దేశభక్తి కలిగిన ప్రవాసీ భారతీయులు 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు దోహదపడాలనే సదుద్దేశంతో ఎన్ఆర్ఐలను ప్రోత్సహిస్తూ రెడ్ కార్పెట్ ఆహ్వానం పలుకుతోంది. 2024 వివరాల ప్రకారం 15 మిలియన్ల ప్రవాసీ భారతీయులు, మరో 20 మిలియన్ల భారత మూలాలు కలిగిన పిఐఓలు పలు అభివృద్ధి చెందిన దేశాల్లో స్థిరపడి ఉన్నారు. అత్యధిక ప్రవాసీ భారతీయులు కలిగిన దేశంగా అమెరికా ప్రసిద్ధిగాంచింది. అమెరికాలో 44.6 లక్షలు, యూఏఈలో 35 లక్షలు, మలేసియాలా 29.14 లక్షలు, కెనడాలో 28.76 లక్షలు, సౌదీ అరేబియాలా 24.64 లక్షల ప్రవాసీ భారతీయులు ఉన్నారని తెలుస్తున్నది.

'మేధో వలస' లేదా 'బ్రెయిన్ డ్రేయిన్' అనబడే పదాన్ని తొలిసారి యూకెలో 1960లో ప్రయోగించారు. నైపుణ్యం, ఉన్నత విద్య ప్రమాణాలు కలిగిన యువత ఉన్నత భవితకు తమ దేశాన్ని వదిలి అభివృద్ధి చెందిన దేశాలకు వలస పోవడాన్ని 'మేధో వలస లేదా హూమన్ క్యాపిటల్ ఫ్లైట్' అని అంటున్నారు. అభివృద్ధి చెందుతున్న యువభారతం నుంచి ఆకర్షణీయ వేతనాలు, ఉద్యోగ అవకాశాలు, ఉన్నత ప్రమాణాలు కలిగిన యూనివర్సిటీల విద్యా బోధనలు, అత్యాధునిక శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు అవకాశాలు, ఉత్తమ జీవనశైలి, సులభ వీసా విధానాలు, రూపాయి విలువ పతనం, రాజకీయ స్థిరత్వం లాంటి కారణాలతో భారత యువత లక్షల సంఖ్యలో ప్రతి ఏట అభివృద్ధి చెందిన దేశాలకు వలస పోవడం, అక్కడే స్థిరపడి ప్రవాసీ భారతీయులుగా మారడం జరుగుతోంది. ఉన్నత విద్యకు మాత్రమే కాకుండా నైపుణ్యం, సృజనశీల మేధస్సు కలిగిన వ్యక్తులుకూడా విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడడం కూడా కొనసాగుతున్నాయి. భారత్లో విద్యా ప్రమాణాలు తగ్గడం, పరిశోధనాలయాల కొరత, నిరుద్యోగం, వేతన వ్యత్యాసాలు, రాజకీయ అస్థిరత్వం, జీవనశైలి ప్రమాణాలు తగ్గడం, ఆర్థిక అవకాశాలు మూతపడడం లాంటి కారణాలు కూడా యువత విదేశీ పయనాలకు దోహదపడుతున్నాయి. అమెరికాలో 12 శాతం శాస్త్రవేత్తలు, 38 శాతం వైద్యులు, 36 శాతం నాసా ఉద్యోగులు ప్రవాసీ భారతీయులే అని తెలిసి ఆశ్చర్యపోతున్నాం. అంతే కాకుండా మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల్లో 34 శాతం, ఐబిఎంలో 28 శాతం, ఇంటెల్లో 17 శాతం, గూగుల్లో 12 శాతం ఉద్యోగులు ప్రవాసీ భారతీయులే అని తెలుసుకోవాలి. మేధో వలసలో ప్రథమ స్థానం భారత్ చేజిక్కించుకుంది. 2022 ఏడాదిలో 7.7 లక్షల యువత విద్య కోసం విదేశాలకు వెళుతున్నారు. 2024లో దాదాపు 1.8 మిలియన్ల భారతీయ యువత చదువుల నిమిత్తం విమానయానం చేసారని తెలుస్తున్నది. 2014 నుంచి నేటి వరకు 23,000 మిలియనీర్లు భారత్ను వదిలి విదేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. మేధో వలసను తగ్గించడానికి మన యూనివర్సిటీ విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయి వరకు పెంచడం, తిరిగి వచ్చే ప్రవాసీ భారతీయులకు పన్ను రాయితీలను ఇవ్వడం, పేటెంట్ పొందే వారికి పన్నులు తగ్గించడం లాంటివని కల్పించాలని సూచిస్తున్నారు.

భారత దేశ అమూల్య వనరు అయిన మేధావులు, నైపుణ్యం కలిగిన టెక్నోక్రాట్లు, ప్రొఫెషనల్స్ దేశాన్ని వదిలి వెళ్లడం జన్మభూమికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నది. అదే విధంగా నిరంతరం మేధో వలస కొనసాగితే దేశ సామాజిక-ఆర్థిక సమగ్రాభివృద్ధికి తీవ్రమైన విఘాతం కలుగుతుందని తెలుసుకోవాలి. మేధో వలస వల్ల స్వదేశంలో ఇన్నొవేషన్, పరిశోధనలు, సుస్థిరాభివృద్ధి కుంటుపడుతుంది. మేధో వనరు వలస వల్ల దేశానికి కొంత ఆర్థిక చేయూత లభిస్తే అది కొంత వరకు ఊరటను ఇస్తుంది. ఒక మొక్కను నాటి, సకల పరిచర్యలు చేసి, నీరు పోసి, ఎరువు వేసి పెంచిన తర్వాత పండ్లు లభించే స్థాయిలో దానిని మరొకరు ఇవ్వడం ఎంత బాధను కలిగిస్తుందో అంతే నష్టాన్ని మేధో వలస కూడా జన్మభూమికి చేస్తుందని తెలుసుకోవాలి. మేధో వలస వల్ల అభివృద్ధి చెందిన దేశాలకుపెట్టుబడి పెట్టకుండానే 'రెడీ టు యూజ్ స్కిల్డ్ యూత్' ఉచితంగా లభిస్తున్నది.

18వ ప్రవాసీ భారతీయ దినం వేదిక భారత దేశానికి, ప్రవాసీ భారతీయులకు మధ్య వారధిగా నిలవాలని, ప్రవాసీ పౌర సమాజం తిరిగి తమ దేశంలో మేధోపరమైన, ఆర్థికపరమైన పెట్టుబడులు పెట్టి భారతాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేర్చడానికి తమ వంతు కృషి చేయాలని కోరుకుందాం. మన ప్రవాసీలను ప్రేమతో ఆలింగనం చేసుకుందాం.

## సంబరాలు పేరుతో ప్రమాదం తెచ్చుకోవద్దు

సంక్రాంతి వారం రోజుల ముందు నుంచి గాలిపటాల హడావుడి చిన్నల నుంచి పెద్దల వరకు ఒక ప్రవాసంలా హడావుడిగా జరుగుతూనే ఉంటుంది పతంగులు ఎగరవేయడానికి ఉపయోగించే చైనా మాంజా మరియు ఎగరవేసే ప్రదేశాల వద్ద అత్యుత్సవంతో మరిచిపోయి ప్రమోదం స్థానంలో ప్రమాదంతెచ్చిపెట్టుకుం టున్నారుతేద కొన్ని జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి విద్యుత్ లైన్ల కు దూరంగా ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే పతంగులు ఎగరవేయాలి సంక్రాతి పండుగ సందర్భాంగా పిల్లలు , పెద్దలు సంతోషంగా పతంగులు ఎగుర వేయడం ఒక సాంప్రదాయకంగా వస్తున్నదని, సురక్షిత ప్రాంతాల్లో పతంగులు ఎగురవేయడం శ్రేయస్కర మన్నారు . ఒక వేళ విద్యుత్ లైన్ల వద్ద, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద పతంగులు ఎగురవేసి నట్లయితే ఆ పతంగుల మాంజాలు విద్యుత్ లైన్లపై, ట్రాన్సఫార్మర్లపై పడి ప్రమాదాలు, విద్యుత్ జరిగే అవకాశం ఉన్నదని , అందువల్ల విద్యుత్ లైన్లు లేని బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే ఎగరవేసి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారువిద్యుత్ లైన్ల వద్ద, ట్రాన్సఫార్మర్లు, సబ్ స్టేషన్ల వద్ద ఎగురవేయడం అత్యంత ప్రమాదకరం. ఒక వేళ పతంగులు కానీ, మాంజాలు కానీ విద్యుత్ లైన్ల పై, ఇతర విద్యుత్ పరికరాలపై పడితే విద్యుత్ సరఫరాలో అంతరాయం తో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం వున్నది. దారాలతో ఉన్న పతంగులే తప్ప చైనా మాంజాలతో కూడిన వాటిని అస్సలే వాడొద్దు. మాంజాదారం తో ప్రమాదం పొంచి ఉన్నదని కరెంటు తీగలకు తాకితే అస్సలేతెగవు పైగా లైన్లు బ్రేక్ డౌన్ అయ్యే అవకాశముంది మరియు మాంజా దారాలతో పక్షులతో పాటు మనుషులకు కూడా గాయాలు అయ్యే ప్రమాదం ఉంది. గాలిపటం ఎగురవేస్తూ కరెంటు తీగలకు చుట్టుకుంటే దాన్ని లాగుతూ లేదా కర్ర సహాయంతో లేదా ఇనుప పైపులాంటి వాటితో తొలగించే ప్రయ త్నం ఎట్టి పరిస్థితిల్లో చేయరాదు . .పతంగులు కానీ, మాంజాలు కానీ విద్యుత్ లైన్లపై, ఇతర విద్యుత్ పరికరాలపై పడ్డప్పుడు వాటిని వదిలేయండి. ఒక వేళ వాటిని పట్టుకు లాగినప్పుడు విద్యుత్ తీగలు ఒక దానికొకటి రాసుకుని విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం వున్నది. బాల్కనీ, గోడలు,ప్రహరీ గోడలేని మేడపై ఉన్న వాటి మీద నుండి పతంగులు ఎగురవేయరాదు. ఇది ప్రమాదకరం. ప్రమాదా లు జరిగే అవకాశం వుంది.తల్లిదండ్రులు తమ పిల్లలు పతంగులు ఎగురవేసేటప్పుడు తప్ప కుండ గమనించగలరు. పిల్లలు తెగిన, కింద పడ్డ విద్యుత్ వైర్లను తాకనివ్వొద్దు.ఒక వేళ విద్యుత్ వైర్లపై, విద్యుత్ పరికరాలపై పతంగులమాంజాలు తెగి పడ్డట్లు ఉంటే, విద్యుత్ వైర్లు తెగి రోడ్డుపై పడ్డట్టు వున్నా, వాటిని తాకకుండా వెంటనే విద్యుత్ శాఖ వారి 1912 టోల్ ఫ్రీ నంబర్ కు గాని లేదా సమీప విద్యుత్ కార్యాలయానికి తెలుపరచగలరని వివరిం చారు . జాగ్రత్తగా పతంగులు ఎగరవేయండి . సంక్రాంతి బ్రాంతులు మిగల్చవద్దు కాంతులు నింపాలి

**ఉమాశేషారావు వైద్య 9440408080**

## సినిమాలు సమాజానికి ఉపయోగ పడాలి

పౌరాణికమైన సాంఘికమైన వినోదాత్మకంగా మనోఉల్లసంగా కళాత్మకంగా సందేశాత్మకంగా ఏ చిత్ర సినిమా యైన ప్రజలకు ఒక సందేశం అందించే విధంగా ఉండాలి 90 దశకం వరకు సినిమాలు చాలా వరకు చైతన్యవంతంగా సినిమా చూస్తున్నంత సేపు మమేకమై పోయేవారు సంభాషణలు నిజ జీవితంలో ఉపయుక్తముగా ఉండేవి. సంఘటనను బట్టి ఈ సంభాషణలను కూడా ప్రజలు వాడుకునేవారు ఈ డైలాగులను వివిధ వేదికలపై సందర్భోచితంగా ఉపయోగించేవారు. ఇక పాటలు ఆహ్లాదకరముగా మనసుకు ఆనందదాయకంగా అద్భుతముగా రచన చేసేవారు వివిధ సందర్భాల్లో ఆయా సంఘటనలు బట్టి ఈ పాటలు సమాజంలో విస్తృతంగా వాడకంలో ఉండేటివి పాటలు సినిమా చూసిన తర్వాత మదిలో మెదిలి కొన్ని రోజుల వరకు అవే పాటలు పాడుకునే విధంగా ఉండేవి ఇంతేగాక డైలాగులలో పాటలలో అద్భుతమైన క్రోత్త క్రొత్తవి పదాలు ఉద్భవించేవి. తద్వారా సమాజానికి ఇవి విస్తృత స్థాయిలో వెల్లు విరిసేవి కానీ నేడు హింసకు దొమ్మిలకు దొంగతనాలకు సంకుచిత రాజకీయాలు మోసపూరిత ఘటనలఎట్లా చేయాలో శిక్షణ పొందే విశ్వవిద్యాలయాలుగా నిర్మిస్తున్నారు నేటి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి సమాజానికి అత్యంత విలువలతో కూడిన దృశ్యాలను చూపించే బదులు జుగుత్సాకరమైన రీతిలో చూపించడం వలన యువత సమాజం చెడు దారిన పయనిస్తున్నది పాటలు సంగీతము భరించరాని శబ్ద కాలుష్యంతో విపరీతమైన ధోరణిలో ఉండడం వలన సినిమాలు చూడడం అంటే బీభత్సకరమైన వాతావరణం సృష్టించబడుతున్నది నిర్మాతలు నటీనటులకు వాళ్ల స్థాయి విలువలను బట్టి కోట్లాది రూపాయలు పారితోషకం చెల్లిస్తుంటారు కథా వస్తువు అనేది కానరావడం లేదు సినిమా మొత్తం ప్రముఖమైన నటి నటులపై ఫోకస్ పెడుతున్నారు హాస్యం అనేది ఎప్పుడో ఒకసారి సినిమాలో చూపిస్తున్నారు ఈ నటీనటులు నిర్మాతలు దర్శకులు వివిధ వేదికలపై సమాజానికి గొప్ప గొప్ప సందేశాలు ఉపన్యాసాలు ఇస్తుంటారు కానీ వారు వృత్తి రీత్యా చేసే సినిమాలో ఇందుకు విరుద్ధముగా ప్రవర్తిస్తున్నారు ఫలితంగా సమాజం బలి పశువు అవుతున్నది నిర్మాతలు దర్శకులు నటీనటులు తమ పెట్టుబడిని తిరిగి రాబట్టుకొనుటకు ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి మొదటి వారం రోజులు ప్రత్యేకంగా దినమంత షో లు నడపటానికి అధిక రెట్టింపు ధరలతో సినిమా టిక్కెట్లను అమ్ముకొనుటకు అనుమతి పొంది ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు సినిమా రంగ ప్రముఖులు వారి ఆస్తులను తరతరాలకు పెంపొందించుటకు మాత్రమే ఈ సినిమాలు ఉపయోగపడుతున్నవి సామాన్య ప్రజానీకం పావులుగా మారి కొన్ని కొన్ని సార్లు ప్రాణాలు కూడా అర్పిస్తున్నారు ఎవరి కోసం ఈ సినిమాలు చేస్తున్నారు ఒక్క నిమిషం ఆలోచించండి సినిమా రంగంలో పనిచేసే ఉన్నత స్థాయి వాళ్ళు సామాన్య సమాజానికి ఉపయోగపడే పాఠశాలలు వైద్యశాలలు ఎక్కడైనా నిర్వహిస్తున్నారా! కానీ వారి పిల్లలు విదేశాలలో కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్యనభ్యసిస్తుంటారు వైద్య సహాయం కూడా ఇదేవిధంగా పొందుతుంటారు సినిమా రంగం వాళ్లకు కూడా కష్టనష్టాలు ఉంటవి మరియు వారిలో ఉన్న నైపుణ్యం కళాత్మకతను ప్రదర్శిస్తుంటారు పౌరాణిక దేశభక్తి సినిమాలు భూతద్దం పెట్టి చూసిన ఎక్కడ కనిపించడం లేదు ఫలితంగా ఇతిహాసాలు రామాయణా మహాభారత ఘటనలు స్వాతంత్ర సమరయోధులు దేశాన్ని పాలించిన పాలిస్తున్న నాయకుల పేర్లు ఈ తరం వారికి తెలియడం లేదు యువత సమాజం బాగుపడం సినిమా రంగం పైనే ఆధారపడి ఉంటుంది కానీ ఆ సినిమా రంగమే వికృత చేష్టలకు నిలయాలుగా కేంద్రీకృతం అవుతున్నవి సినిమా రంగ పెద్దలు రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు మేధావులు సంఘసంస్కర్తలు అందరూ కలిసి ప్రస్తుత సినిమా రంగంపై విస్తృత స్థాయిలో విశ్లేషణాత్మక చర్చలు జరిపి సమాజానికి ఉపయోగపడే విధంగా పునర్వైభవం తేవాలని చేతులెత్తి ప్రార్థిస్తున్నాను

**దండంరాజు రాంచందర్ రావు , 9849592958**

# షేక్ హసీనా ఇక్కడే ఉంటారు.. బంగ్లాదేశ్ కు తేల్చి చెప్పిన భారత్

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించడం లేదు. భారత ప్రభుత్వం నుండి బంగ్లాదేశ్ ప్రభుత్వానికి పరోక్ష సందేశంలో ఈ సమస్యపై తన వైఖరిని స్పష్టం చేశారు. బి షేక్ హసీనా పాస్పోర్ట్ రద్దు చేయ ుబడినప్పటికీ భారత ప్రభుత్వం ఆమె వీసాను పొడిగించింది. షేక్ హసీనా భారత్లో ఉండేందుకు వీసా గడువును హెూం మంత్రిత్వ శాఖ పొడిగించింది. దీంతో షేక్ హసీనాను భారత్ బహిష్కరించదని ఇప్పుడు తేలిపోయింది. బంగ్లాదేశ్లోని మహ్మద్ యూనస్ ప్రభుత్వం షేక్ హసీనాను బంగ్లాదేశ్కు అప్పగించాలని భారతదేశాన్ని డిమాండ్ చేసింది, తద్వారా ఆమెపై వివిధ కేసులలో కేసులు విచారించవచ్చు. షేక్ హసీనా పాస్పోర్ట్ రద్దు చేసిన తర్వాత కూడా వీసా గడువును పొడిగించారు.మీడియా నివేదికల ప్రకారం, బహి ష్కరణ డిమాండ్ మధ్య షేక్ హసీనా వీసాను పొడిగించడం ద్వారా, ఆమెను ప్రస్తుతం అప్పగించబోమని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి భారతదేశం చాలా స్పష్ట మైన సందేశాన్ని ఇచ్చింది. తనను బంగ్లాదేశ్కు అప్పగించాలనికోరుతూ బం గ్లా దేశ్ ప్రభుత్వం డిసెంబర్ నెలలో భారతదేశానికి ఒక నోట్ పంపింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం తర్వాత బంగ్లాదేశ్ ఎలాంటి చర్యలు తీసుకో బోతోందని నిశితంగా పరిశీలించనున్నారు.షేక్ హసీనా ఆగస్టు 5న ఢాకా నుంచి బయలుదేరారు. తనను బంగ్లాదేశ్కు అప్పగించడం గురించి చాలా చర్చలు జరుగుతున్న సమయంలో వీసాను భారతదేశం పొడిగించింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం చాలా కీలకంగా పరిగణించబడుతోంది. మహ్మద్ యూనస్ ప్రభుత్వం మాజీ ప్రధాని షేక్ హసీనా పాస్పోర్ట్ను రద్దు చేసింది. ఆమెపై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.



# ఐరోపా జోలికొస్తే.. సహించం

**• ట్రంప్ కు ఫ్రాన్స్ హెచ్చరిక • ట్రంప్ తాజా వ్యాఖ్యలపై ఐరోపా సమాఖ్య ఆగ్రహం**

ఫ్రాన్స్ : ఐరోపా దేశాల సరిహద్దుల సార్వభౌమత్వాన్ని ఎవరు ఉల్లంఘించినా ఊరుకోమని ఫ్రాన్స్ హెచ్చరించింది. తాజాగా గ్రీన్ ల్యాండ్ విలీనంపై ట్రంప్ వ్యాఖ్యానించడం ఐరోపా సమాఖ్యలో కలకలం సృష్టించింది.

"ప్రపంచంలో ఏ దేశమైనా సరే ఐరోపా సమాఖ్య సరిహద్దులపై దాడి చేస్తే.. చూస్తూ ఊరుకొనే ప్రశ్నే లేదు. మాది బలమైన ఖండం. డెన్మార్క్లో దాదాపు 600 ఏళ్ల నాటి నుంచి భాగమైన గ్రీన్ల్యాండ్ను.. అలానే పనామా కాల్వను అమెరికా ఆక్రమించుకొంటుందంటే నేను నమ్మ ను. పరిస్థితులకు తగ్గట్లు మార్పులు చేసుకొనే వారు మాత్రమే తట్టుకోగలిగే యుగంలో ఉన్నామ అంటే.. అవును అనే చెబుతాను. ఐరోపా సమాఖ్య అతిగా ఆందోళన చెందడంకానీ బెదరడం కానీ చేయకూడదు. మేల్కొని బలోపేతం కావాలి" అని ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జియోన్ నోయల్ బార్రోట్ పేర్కొన్నారు. ఆయన ఫ్రాన్స్ ఇంటర్ రేడియో నిర్వహించిన కార్య క్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ ల్యాండ్పై సైనిక శక్తి వాడను అని ఎలాంటి హామీ ఇవ్వలేనంటూ డొనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. ఆయన దాదాపు కొన్నేళ్ల నుంచి గ్రీన్ ల్యాండ్ను అమెరికా స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నారు. ఆయన తొలి విడత పాలనలో ఈ దిశగా కొంత ప్రయత్నం చేసినా ఫలితం లభించలేదు.



## ఆమ్ఆద్మీ పార్టీకి టీఎంసీ మద్దతు..

**'థాంక్యూ దీదీ' అంటూ కేజ్రీవాల్ ట్వీట్**

**ఢిల్లీలో హ్యాట్రిక్ విజయం కోసం శ్రమిస్తోన్న ఆమ్ ఆద్మీ**



ఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ఆమ్ ఆద్మీ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మద్దతు ప్రకటించినట్లు ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'థాంక్యూ దీదీ' అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "ఢిల్లీ ఎన్నికల్లో ఆప్నకు తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. మమత దీదీకి వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా. థాంక్యూ దీదీ. మా మంచి చెడుల్లో మీరు ఎల్లప్పుడూ అండగా నిలిచారు" అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. తాజా పరిణామంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్నకు మద్దతుగా నిలిచిన 'ఇండియా' కూటమి మిత్రపక్షాల జాబితాలో తాజాగా ఆప్ చేరడం గమనార్హం. గతంలో సమాజ్వాదీ పార్టీ, శివసేన (యూబీటీ) కేజ్రీవాల్కు మద్దతు ప్రకటించాయి. గతేడాది జరిగిన లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్తో పొత్తు పెట్టుకున్న ఆప్.. ఆ తర్వాత జరిగిన హరియాణా ఎన్నికల్లో ఒంటరి పోరాటం చేసిన విష యం తెలిసిందే. ఢిల్లీలో మత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 2015లో 67 స్థానాలు గెలుచుకొని తొలిసారి అధికారంలోకి వచ్చిన ఆప్.. ఆ తర్వాత 2020లో 62 సీట్ల తో అధికారం నిలబెట్టుకుని ఇప్పుడు హ్యాట్రిక్ విజయం కోసం కృషిచేస్తోంది.




# ఢిల్లీ వాసులకు కాంగ్రెస్ హామీల వర్షం

**• రూ.25 లక్షల ఆరోగ్య బీమా.. • జీవన్ రక్ష యోజన పథకం ప్రకటన**

**• షరతులు, పరిమితులు లేకుండా అమలు**

ఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఆ రాష్ట్ర రాజకీయాలు మరింత హాట్ హాట్గా సాగుతున్నాయి. ఇప్పటికే షెడ్యూల్ కంటే ముందే అభ్యర్థుల పేర్లను ప్రకటించిన పార్టీలు ఇప్పుడు ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. ఎన్నికల తేదీలు రావడంతో ఓటర్లను ఆకర్షించేందుకు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అటు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ.. ఇటు ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు.. ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకుంటూనే.. ప్రచారాన్ని సాగిస్తున్నాయి. ఇక ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీలు.. అనేక హామీలతో ఓటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అధికారంలో ఉన్న ఆప్.. తిరిగి సీఎం పీఠాన్ని దక్కించుకునేందుకు అనేక పథకాలు ప్రవేశపెడుతోంది. అటు బీజేపీ కూడా హామీలు ఇస్తూనే ఉంది. తాజాగా కాంగ్రెస్ పార్టీ సరికొత్త పథకాన్ని ప్రకటించింది.ఢిల్లీలో గత 10 ఏళ్లకుపైగా అటు లోక్సభ ఎన్నికల్లోగానీ.. ఇటు అసెంబ్లీ ఎన్నికల్లో గానీ ఏమాత్రం ప్రభావం చూపలేకపోతున్న కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం శాసనసభ ఎన్నికల ప్రచారంలో ఢిల్లీవాసులకు హామీల వర్షం కురిపిస్తోంది. ఇక ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ మంగళవారం విడుదల కాగా.. బుధవారం ఢిల్లీ ప్రజలకు వరాల జల్లు కురిపించింది. తాము ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తే.. జీవన్ రక్ష యోజన అనే పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ తెలిపింది. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామని హస్తం పార్టీ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్ బుధవారం ఈ జీవన్ రక్ష యోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. గతంలో రాజస్థాన్లో తాము అధికారంలో ఉన్నప్పుడు ఇదే పథకాన్ని అమలు చేసినట్లు గుర్తు చేశారు. అయితే ఎలాంటి ఆంక్షలు, పరిమితులు లేకుండా దీన్ని అమలు చేసినట్లు తెలిపారు.

ఈ పథకం ఢిల్లీకి ఓ గేమ్ఛేంజర్ అవుతుందని అశోక్ గెహ్లాత్ పేర్కొన్నారు. ఇప్పటికే ప్యారీ దీదీ యోజన పథకం కింద ఢిల్లీలోని ప్రతి మహిళకు ప్రతి నెలా రూ.2500 ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5వ తేదీన ఎన్నికలు జరగనుండగా.. ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడనున్నాయి..

# 5 దశాబ్ధాల తర్వాత మారనున్న కాంగ్రెస్ హెడ్ క్వార్టర్స్ అడ్రస్




**• అక్బర్ రోడ్డోని 24వ నెంబర్ బంగ్లా నుంచి తరలింపు**

**• 9ఏ, కోట్లా మార్గ్ చిరునామాకు మారనుందన్న కాంగ్రెస్ నేతలు**

ఢిల్లీ, : దేశ రాజధాని ఢిల్లీలోని ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయం చిరునామా మారనుంది. నాలుగున్నర దశాబ్దాలుగా ఏఐసీసీ హెడ్క్వార్టర్గా సేవలందించిన అక్బర్ రోడ్లోని 24వ నెంబర్ బంగ్లా నుంచి మరో ప్రాంతానికి పార్టీ కార్యాలయం తరలిపోనుంది. ల్యూటెన్స్ ఢిల్లీగా వ్యవహరించే సెంట్రల్ ఢిల్లీ నుంచి పార్టీ కార్యాలయం 9%ూ%, కోట్లా మార్గ్ చిరునామాకు మారనుంది. అక్కడ 2009లో ప్రారంభించిన పార్టీ కార్యాలయ భవనం నిర్మాణం పూర్తిచేసుకుని చాలా రోజులైనప్పటికీ.. తుది మెరుగులు దిద్దుకోవడంలో జాప్యం జరిగింది. మొత్తంగా ఆ భవనానికి ఇప్పుడు మోక్షం లభించడంతో ఒకట్రెండు నెలల్లో ఆ భవనాన్ని ప్రారంభించేందుకు ఏఐసీసీ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది.

**ఏఐసీసీ చరిత్రలో 46 ఏళ్లుగా అక్కడే**

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయంగా సేవలందిస్తున్న 24, అక్బర్ రోడ్ భవంతి ఢిల్లీలోని పాలనా కేంద్రానికి అత్యంత సమీపంలో ఉంది. ల్యూటెన్స్ ఢిల్లీగా వ్యవహరించే ఈ ప్రాంతంలో పాలనా భవనాలతో పాటు పాలకులు, ఉన్నతాధికారుల నివాస భవనాలు మాత్రమే ఇక్కడ ఉంటాయి. అలాంటి ప్రాంతంలో ఓ ప్రభుత్వ బంగ్లాను ఏఐసీసీ ప్రధాన కార్యాలయంగా మార్చుకుని ఉపయోగించుకుంటోంది. ఇదే మాదిరిగా 11, అశోక రోడ్ బంగ్లాను భారతీయ జనతా పార్టీ కొన్ని దశాబ్దాల పాటు ప్రధాన కార్యాలయంగా మార్చుకుని వినియోగించుకుంది. ల్యూటెన్స్ ఢిల్లీలో రాజకీయ పార్టీల కార్యాలయాలపై సుప్రీంకోర్టు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో నాటి ప్రభుత్వం దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్లో వివిధ రాజకీయ పార్టీలకు స్థలాలను కేటాయించింది. ఈ క్రమంలో బీజేపీ తమకు కేటాయించిన స్థలంలో అధునాతన సదుపాయాలతో ఓ భవనాన్ని నిర్మించుకుని, పార్టీ కార్యాలయాన్ని 11 అశోక రోడ్ నుంచి దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్కు మార్చుకుంది. అయితే బీజేపీ కంటే చాలా ఏళ్ల క్రితమే కాంగ్రెస్ పార్టీ కూడా డీడీయూ మార్గ్లో తమకు కేటాయించిన స్థలంలో భవన నిర్మాణం చేపట్టింది. 2009లో చేపట్టిన ఆ నిర్మాణం 2014 తర్వాత పార్టీ అధికారాన్ని కోల్పోవడంతో నత్తనడకన సాగింది. మొత్తానికి అదిప్పుడు పూర్తికావడంతో ప్రారంభోత్సవానికి సిద్ధమైంది.

అయితే 130 ఏళ్లకు పైగా చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీకి ప్రధాన కార్యాలయం నేటి ప్రయాగ్రాజ్ (గతంలో అలహాబాద్)లో ఉండేది. దాన్ని స్వరాజ్ భవన్గా వ్యవహరించేవారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చి న్యూఢిల్లీ నగరాన్ని రాజధానిగా ఎంచుకున్న తర్వాత ఢిల్లీలోని జంతర్ మంతర్ సమీపంలో 7, జంతర్ మంతర్ భవనాన్ని పార్టీ కార్యాలయంగా మార్చుకుంది.

1969లో పార్టీలో చీలక రాగా, ఇందిరా గాంధీ నేతృత్వంలోని పార్టీ తాత్కాలిక భవనాల్లో కొన్నాళ్లు పార్టీని నడిపి చివరకు ఎమర్జెన్సీ తర్వాత జరిగిన ఓటమి అనంతరం 1978లో 24, అక్బర్ రోడ్ బంగ్లాను పార్టీ ప్రధాన కార్యాలయంగా మార్చుకుంది. అప్పటి నుంచి ఈ బంగ్లాయే ఏఐసీసీ హెడ్క్వార్టర్గా సేవలందిస్తూ వస్తోంది. ఈ బంగ్లాకు ఆనుకుని పక్కనే ఉన్న 10, జన్పథ్ను సోనియా గాంధీ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత నివాస భవంతిగా కేటాయించగా.. ఇప్పటికీ ఆ నివాసంలో సోనియా నివాసం ఉంటున్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో పక్కపక్కనే ఉన్న 10, జన్పథ్ - 23, అక్బర్ రోడ్ బంగ్లాకు కీలక వ్యవహారాలకు, నిర్ణయాలకు కేంద్ర బిందువులుగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సంబంధించిన అనేక చర్చలు, నిర్ణయాలకు కూడా ఈ జంట భవనాలే వేదికలయ్యాయి.

**చిరునామాకు వెనుక ద్వారం**

కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయ భవనం నిర్మించింది దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్లోనే కావడంతో దాని చిరునామా కూడా అదే అవుతుంది. అయితే పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్తల్లో ఒకరన్న విషయం అందరికీ తెలిసిందే. అలాంటి నేత పేరు మీద ఉన్న చిరునామాలో కాంగ్రెస్ పార్టీ ఉండడాన్ని ఆ పార్టీ ఇష్టపడినట్టు లేదు. అందుకే వెనుక ద్వారం కోట్లా మార్గ్లో ఉంటుంది.

**వెనుక ద్వారమే ప్రధాన ద్వారంగా మార్చుకుంటే..**

9A, కోట్లా మార్గ్ ఇప్పుడు ఆ భవంతికి అధికారిక చిరునామాగా మారుతుంది. దాంతో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పేరు ఉపయోగించాల్సిన అవసరం లేకుండానే ఏఐసీసీ కార్యాలయం చిరునామా రాసుకునే వెసులుబాటు ఏర్పడింది. మొత్తం 6 అంతస్థుల్లో నిర్మించిన ఈ భవనాన్ని అప్పట్లో అహ్మద్ పటేల్, మోతీలాల్ ఓరా వంటి పార్టీ అగ్రనేతలు ఆర్కిటెక్టులతో డిజైన్ చేయించి మరీ నిర్మాణం ప్రారంభించారు. సోనియా గాంధీ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. పటేల్, ఓరా వంటి నేతలు ఇప్పుడు జీవించి లేకపోయినా.. వారి హయాంలో మొదలైన భవనం ఇప్పుడు నిర్మాణం పూర్తి చేసుకుని తుదిమెరుగులు దిద్దుకుంది.

**కోట్లాది మంది జీవితాలతో ముడిపడిన శాఖలు**

## గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమం

**ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,**

**గ్రామాల్లో ఉన్న మహిళా కేంద్రాల పరిస్థితి ఆరా తీసిన మంత్రి సీతక్క**

**ట్రాన్స్ జెండర్ ల క్లినిక్ తెలంగాణలోనే ఉన్నాయి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు రాష్ట్రంలో కోట్లాదిమంది జీవితాలతో ముడిపడి ఉన్నాయి. ఈ శాఖల ద్వారా మెరు గైన సేవలు రాష్ట్ర ప్రజలకు అందాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి సీతక్క అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో ఈ శాఖలకు సంబంధించి వారు పలు అంశా లను చర్చించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నతనంలోనే మంచి పోషక ఆహారాన్ని అందించడం ద్వారా వారికి ఉజ్వలమైన భవిష్యత్తును ప్రసాదించే అవ కాశం ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వారిపై పెట్టే పెట్టుబడి రాష్ట్ర భవిష్య త్తుకు ఉపయోగపడుతుందని అన్నారు. జువైనల్ హెూమ్స్ లోని పిల్లల మానసిక పరిపక్వతకు క్రీడలు దోహదం చేస్తాయి, ఇందుకుగాను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నుంచి స్పోర్ట్స్ కిడ్స్ అందిస్తామని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు తెలిపారు. స్పోర్ట్స్ కిట్స్ అందజేయాల్సిందిగా క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డికి సమావేశం నుంచి సూచించారు. శిశు విహార్ లో ప్రస్తుతం ఉన్న శిశువుల సంఖ్య వారికి అందుతున్న సౌకర్యాలు, వైద్య సహాయం తదితర అంశాల పై మంత్రులు సమ్మె అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న మహిళా ప్రాంగణాల పరిస్థితి పైన డిప్యూటీ సీఎం, మంత్రి సీతక్క ఆరా తీశారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉన్నట్టు అధికారులు తెలియజేయడంతో వాటిని పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికా రులకు డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు పెద్ద వ్యాపారాలకు పనికొచ్చే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. దివ్యాంగులకు స్వల్పకాలిక శిక్షణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్ ల సేవలను ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ కూడళ్ళలో వినియోగిస్తున్నారు, ఈ ప్రయోగం విజయ వంతం అయితే మండల కేంద్రాల్లోనూ ట్రాన్స్ జెండర్ ల సేవలు వినియోగి స్తామని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. దీంతోపాటు ట్రాన్స్ జెండర్ ల క్లినిక్ సెంటర్లుదేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అందుబాటులో ఉన్నాయని మం త్రులు వివరించారు. కేంద్ర సౌజన్యంతో కొనసాగుతున్న పథకాలు, నిధుల విడు దల, భవిష్యత్తులో ఈ పథకాలకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అని తా రామచంద్రన్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డిని కలిసిన పుల్లెల గోపీచంద్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: క్రీడాకారులను ప్రోత్సహించే చర్యలు చేపట్టడం శుభపరిణామమన్న గోపీచంద్తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ కలిశారు. జుబ్లీహిల్స్లోని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని, ఇది హర్షణీయమన్నారు. క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు.

# ప్రయాణికుల సృజనాత్మక నైపుణ్యాల వేదికగా 'మెట్రో'

హైదరాబాద్జి నిత్యం లక్షలాదిగా ప్రయాణించే మెట్రో రైల్ ఇప్పుడు ప్రయాణికులకు కొత్త అనుభూతిని అందించబోతోంది. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా మెట్రోను ఆశ్రయిస్తూ ప్రయాణిస్తున్న అనేక మందిలో వివిధ కళా, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ఉన్న అభిరుచిని ప్రదర్శించుకునే గొప్ప అవకాశాన్నిఇవ్వనున్నది మెట్రో. ఇందుకు ఎంజీబీఎస్ వంటి కొన్ని విశాలమైన స్టేషన్లలో తమ నైపుణ్యాలను ప్రదర్శించుకునేందుకు తగిన స్థలం కేటాయించనున్నట్టు హెచ్ఎంఆర్ఎల్, హెచ్ఏఎంఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఎల్ అండ్ టీ మెట్రో, హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థలు 'మీ టైం ఆన్ మెట్రో' పేరుతో మూడు రోజుల వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించాయి.

ఈ మెట్రో పండుగను జేబీఎస్ మెట్రో స్టేషన్ లో హెచ్ఎంఆర్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ ఎండీ, సీఈఓ శ్రీ కేవీబీ రెడ్డి ఈ రోజు ప్రారంభించారు. మెట్రో అంటే కేవలం కాంక్రీట్, గోడల నిర్మాణాలతో కూడిన ఒక రవాణా వ్యవస్థ మాత్రమే కాదని, ఇది హైదరాబాద్ జనజీవితాలతో ముడిపడి ఉన్న ఆత్మ వంటిదని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

హైదరాబాద్ ని ఒక అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి గారి సూచనలను దృష్టిలో పెట్టుకొని మెట్రో ద్వారా మరింత అభివృద్ధి చేయాలని



ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. కొన్ని ముఖ్యమైన స్టేషన్ల జంక్షన్లను విశాలమైన స్థలాలను ప్రత్యేక హబ్ లుగా, అంతర్జాతీయ కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని అయన వెల్లడించారు.

**కొత్త కారిడార్లకు మెగా జంక్షన్:** ఫేజ్ - 2 పార్ట్-'బి' లోని ప్రతిపాదిత జేబీఎస్ - శామీర్ పేట్ (22 కి.మీ), ప్యారడైజ్ - మేడ్చల్ (23 కి.మీ) మార్గాలకు ఉమ్మ డిగా ఒక మెగా జంక్షన్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచనల మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. రెండవ దశ పార్ట్ 'ఏ' అయిదు కారిడార్లకు సంబంధించి ఇప్పటికే కేంద్రానికి పంపిన డీపీఆర్ లను త్వరలో ఆమోదింప జేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ అనుమతులు రాగానే ఆ పనులు త్వరితగతిన ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. ఈ లోగా పాతనగరంలో భూసేకరణ చేస్తూనే, రోడ్డు విస్తరణకు, మెట్రో నిర్మాణానికి కూల్చివేతల పనులు త్వరలోనే చేపట్టనున్నట్టు ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.


ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఎండీ శ్రీ కేవీబీ రెడ్డి మాట్లాడుతూ మెట్రో రైళ్లలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా అదనపు రైళ్లను కొనుగోలు చేయడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆర్డర్ ఇచ్చిన 18 నెలల్లో కొత్త రైళ్లు వస్తాయని ఆయన అన్నారు. అయితే ప్రయాణికులు ఇంకా క్రమశిక్షణను అలవర్చుకుంటే రద్దీ సమస్య చాలా వరకు తగ్గుతుందని చెప్పారు.

'మీ టైం ఆన్ మెట్రో' ప్రచారంలో భాగంగా లఘు చిత్రాలను, నృత్యాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. అలాగే సంక్రాంతి సంబురాలు, ఈ ప్రచార కార్యక్రమం ప్రతిబింబించేలా రూపొందించిన మెట్రో రైలుని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి, శ్రీ కేవీబీ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

# ట్రస్మా కు అండగా ఉంటా

**ట్రాస్మా రాష్ట్ర కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రాస్మా ) రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి, పెద్దపల్లి వికలాంగుల కో ఆపరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, కేజీ టు పీజీ కన్వీనర్ మువ్వ శ్రీనివాస్, టిపి జే ఎం ఏ వీరారెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కూకట్ పల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో ట్రాస్మా ముఖ్య సలహాదారుడిగా యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఐ వి రమణారావు, కోశాధికారిగా ఎస్. జయసింహా గౌడ్ లు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ బడ్జెట్ ప్రైవేటు పాఠశాలల సంఘం ఇంత బలంగా ఉన్నదంటేనే తమకు సమస్యలు ఉన్నట్లు అర్థం అవుతుందని, మీ బడ్జెట్ స్కూల్స్ సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బడ్జెట్ స్కూల్స్ కి బరోసానిచ్చారు. ట్రాస్మా పుట్టింది ఖమ్మంలో అని గర్వంగా చెప్పుకుంటున్నానని, అందుకోసం ట్రాస్మా కు వెన్ను దన్నుగా ఉండటం నా భాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం కు చెందిన దివంగత ట్రాస్మా రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేష కుమార్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. తదనంతరం కొలను హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రయివేటు పాఠశాల సమస్యలు తనకు



తెలుసునని తాను ఎల్లప్పుడూ ప్రయివేటు పాఠశాల యాజమాన్యలకు అండగా ఉంటానన్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ట్రాస్మా రాష్ట్ర కమిటీతో త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రాపోలు విష్ణువర్ధన్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్ టి వెంకటయ్య రాష్ట్ర సలహాదారులు, అల్లాజి సుధీర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బి రమణ రావు, రాజేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సురభి రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనజ అశోక్, రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోసాని బాల రాజు, పి కిషన్ రావు స్టేట్ అసోసియేషన్, కమతం ప్రకాష్ బాబు రాష్ట్ర సలహాదారు, అజయ్, మోహన్ , ఆదిలాబాద్ జిల్లా పవన్, బద్దం పురుషోత్తం రెడ్డి నల్ల భాస్కర్ రెడ్డి, ఖమ్మం ట్రస్మ అధ్యక్షులు కాంతారావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జే నాగరాజు, నిజాంబాద్ అధ్యక్షులు నిత్యానందం, నిర్మల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సిరిసిల్ల అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, వనపర్తి అధ్యక్షులు జావిద్, గద్వాల అధ్యక్షులు బాబు నాయుడు, వరంగల్ అధ్యక్షులు డాక్టర్ వీరస్వామి మహబూబ్నగర్ జనరల్ సెక్రెటరీ ఆయుబ్, జనగాం జాన్ బన్నీ, రాష్ట్ర సలహాదారులు బీమపల్లి,షాద్నగర్ జోసెఫ్, నాగర్ కర్నూల్ సీఎం రెడ్డి అచ్చంపేట మహేష్, కె శ్రీనివాసచారి కుత్బుల్లాపూర్ అధ్యక్షులు, జి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి,కే నర్సిరెడ్డి ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బేర్ మనేలా బీర్ ధరలు?




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో కింగ్ఫిషర్ బీర్ ప్రియుల గుండె పగిలిపోయే విషయం ఇది. కింగ్ఫిషర్ బ్రాండ్ బీర్ తయారీదారులైన యునైటెడ్ బ్రేవరీస్ తెలంగాణ బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ కి గణనీయమైన , కొనసాగుతున్న ఆపరేటింగ్ నష్టాల కారణంగా తక్షణమే అన్ని బ్రాండ్ల కింగ్ఫిషర్ బీర్ల సరఫరాను నిలిపివేయాలని నిర్ణయించింది. బీర్ తయారీదారు గత నాలుగు సంవత్సరాలుగా నిరంతర ప్రయత్నాలు చేసినప్పటికీ, దాని ఉత్పత్తులకు అందించే బేస్ ధరలలో పెరుగుదల లేదని పేర్కొంది. ఇది నష్టాలను పెంచడానికి దారితీసింది, రాష్ట్రంలో మా కార్యకలాపాలు అసమర్థంగా మారాయి అని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది.

యునైటెడ్ బ్రేవరీస్ తెలంగాణలో అత్యంత ప్రజాదరణ పొందిన కింగ్ఫిషర్ లైట్, కింగ్ఫిషర్ స్ట్రాంగ్, కింగ్ఫిషర్ అల్ట్రా, కింగ్ఫిషర్ అల్ట్రామాక్స్ , కొన్ని ఇతర బీర్ బ్రాండ్లను తయారు చేసింది. వాస్తవానికి రాష్ట్రంలోని మొత్తం బీర్ విక్రయాల్లో దాదాపు 60 నుంచి 70 శాతం కింగ్ఫిషర్ బీర్ బ్రాండ్లదేనని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.తెలంగాణ ప్రభుత్వం వినియోగదారులకు బీర్ ధరలను పెంచింది, కానీ తయారీదారులకు చెల్లించే బేస్ ధరను పెంచలేదు అనేది పిచ్చు గందరగోళానికి గురిచేసింది. అంతేకాకుండా, టీజీబీఎల్ నుండి చెల్లింపులలో విపరీతమైన జాప్యం కూడా కంపెనీకి నష్టాలను పెంచడానికి దారితీసింది, ఇది ప్రతి సంవత్సరం రాష్ట్ర ఖజానాకు రూ. 4500 కోట్లకు పైగా జమ చేస్తుంది. మా వాటాదారులందరికీ మాకు విశ్వసనీయ బాధ్యత ఉంది , ప్రతి బీర్ నష్టానికి విక్రయించబడటంతో, మా కార్యకలాపాలను కొనసాగించడం మాకు భరించలేనిదిగా మారింది. అదనంగా, టీజీబీఎల్కి చేసిన సరఫరాల కోసం గణనీయమైన మీరిన చెల్లింపులు పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తాయి అని ప్రకటన పేర్కొంది. పరిశ్రమ వ్యాప్త సవాళ్లకు సంబంధించి బ్రూవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రభుత్వానికి అనేక ప్రాతినిధ్యాలను అందించింది, ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి ధరలను పెంచాలని కోరింది, అయితే దురదృష్టవశాత్తు, నేటికీ ఎటువంటి పరిష్కారం లేదు. కాగా, బీర్ల సరఫరాను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ వైన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు డి వెంకటేశ్వర్రావు ప్రభుత్వాన్ని కోరారు. గత వేసవిలో కూడా రాష్ట్రంలో మద్యం విక్రయదారులు వ్యాపారం కోల్పోయారు.

# ప్రభుత్వ వైద్యంలో అనేక సంస్కరణలు

- అమీర్ పేట్ సీహెచ్సిను పరిశీలించిన హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి
- డాక్టర్లు, ఎమర్జెన్సీ, గైనిక్, మందులు, ల్యాబ్ లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్






తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అమీర్ పేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను హైదరాబాద్ మంత్రి పరిశీలించారు. హాస్పిటల్ లో ఉన్న డాక్టర్లు, రోగులు, రోగుల బంధువులతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. హాస్పిటల్కి ప్రతిరోజూ వస్తున్న ఓపీలు ఎన్ని, ఎమర్జెన్సీ కేసులు ఎన్ని, ప్రతి నెలలో జరుగుతున్న గర్భిణీ ప్రసూతులు ఎన్ని తదితర వాటిపై హాస్పిటల్ సూపరిండెంట్ను అడిగి తెలుసుకున్నారు. గైనకాలాజీ విభాగాన్ని పరిశీలించారు.. ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే రోగులకు విశ్వాసం కల్పించేలా పని చేయాలని వైద్యులకు సూచించారు మంత్రి.. చిన్న పిల్లలకు మందులు ఇచ్చే గది ఫార్మా రూం, ల్యాబ్ లను పరిశీలించారు మంత్రి పొన్నం. మెడికల్ ఓపీ పరిశీలించి.. స్వయంగా బీపీ చెకప్ చేసుకున్నారు. ఏమైనా మందుల కొరత ఉందా అని అడిగి తెలుసుకున్నారు.. ఏ ఏ మందులు ఎక్కువగా వెళ్తుంటాయి అడగగా బీపీ ,షుగర్ ,ఫీవర్ , జలుబు ఎక్కువగా ప్రతి నెల వినియోగంలో ఉంటాయన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. బయో మెడికల్ వేస్టేజ్ ప్రాంతాన్ని పరిశీలించారని, హాస్పిటల్లో పని చేసే శానిటేషన్ సిబ్బందికి కొద్ది నెలలుగా జీతాలు రావడం లేదని మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే వైద్య శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హాస్పిటల్ సూపరిండెంట్ మహమ్మద్ రావుఫ్ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.. అమీర్ పేట్ 50 పడకల ఆసుపత్రి సందర్శించడం జరిగిందని, ఇక్కడ ఉన్న పరిస్థితులు డాక్టర్లు, ఎమర్జెన్సీ, గైనిక్, మందులు, ల్యాబ్ లను పరిశీలించడం జరిగిందన్నారు. ఇక్కడి ఏరియా అంత పేషంట్స్ ఇక్కడికే వస్తున్నారని, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టియన కలిసి అదనంగా 50 పడకలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నా అని ఆయన అన్నారు. 50 పడకల పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపుతారని, ఎస్డీఎఫ్ ఫండ్స్ కింద జిల్లా ఇంచార్జ్ మంత్రి గా హాస్పిటల్ కి లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. 24 గంటలు హాస్పిటల్లో విద్యుత్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, 108 అంబులెన్స్ హాస్పిటల్ కి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. 10 డయాలిసిస్ బెడ్స్ ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం వైద్యంలో అనేక సంస్కరణలు చేపట్టిందని, మా ప్రభుత్వం డాక్టర్లు ,నర్సు లో ,ల్యాబ్ అసిస్టెంట్ , ఫార్మసీస్ట్ ల నియామకాలు చేపట్టిందన్నారు. రోగుల ఆరోగ్యానికి నిరంతర ప్రక్రియ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందని, శానిటేషన్ సిబ్బంది జీతాలు రాలేదంటే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశామన్నారు. మందులు అన్ని ఉన్నాయి.. గతం కంటే ఎక్కడ ఇబ్బందులు లేవని, ఫ్రీ మెడిసిన్ ఇవ్వడానికి టాప్ ప్రయారిటీ కల్పిస్తున్నామన్నారు

## ఉద్యోగ నోటిఫికేషన్లపై టీజీపీఎస్సీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి:వచ్చే మే 1లోగా కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామని వెల్లడిమార్చి 31లోగా ఖాళీల వివరాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడిఆరు నుంచి ఎనిమిది నెలల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామన్న టీజీపీఎస్సీఉద్యోగ నోటిఫికేషన్లపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన చేసింది. వచ్చే మే 1వ తేదీ నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది.

ఇందుకోసం, మార్చి 31 లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపింది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి ఆరు నుంచి ఎనిమిది నెలల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించింది.షెడ్యూల్ ప్రకారం గ్రూప్స్ ఫలితాలు విడుదలయ్యేలా చూస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈ నెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని వెల్లడించారు. ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు.

**టీజీపీఎస్సీ గ్రూప్ 3 ప్రిలిమినరీ కీ విడుదల**


రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్-3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించింది. మూడు పేపర్లకు నిర్వహించిన ఈ పరీక్షలకు 5.36 లక్షల మంది హాజరయ్యారు.

## కాంగ్రెస్ పార్టీకి పోయేకాలం వచ్చింది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడారు.బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ పార్టీకి పోయేకాలం వచ్చింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక పథకం ప్రకారం ఒక పార్టీ నాయకులు ఇంకొక పార్టీ ఆఫీసుపై దాడి చేసిన ఘటనలు లేవు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉంది. కాని, పథకం ప్రకారం దాడి చేయడం సరికాదు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంత బలహీనంగా ఉందా..?స్వయంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా ఉన్నరు. అదేవిధంగా అనుభవం కలిసిన సీపీ సీవీ ఆనంద్ ఉన్నారు. వందలాది మంది కర్రలు, రాళ్లతో బిజెపి పార్టీ ఆఫీసుకు రెండు వైపుల నుంచి వచ్చి, కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. బిజెపి కార్యకర్తల రక్తాన్ని కళ్లజూసే నీచానికి ఒడిగట్టారు. అయినా పోలీసులు నిలువరించలేదు.రేవంత్ రెడ్డి... మీ చేతిలో అధికారం ఉండొచ్చు. మేం తలుచుకుంటే ఇలాంటి దాడులకు పాల్పడితే ఎవ్వరూ మిగలరని హెచ్చరిస్తున్నాం.రేవంత్ రెడ్డి.. ! మీ ఇంటెలిజెన్స్ వ్యవస్థ విఫలమైందా..? లేదా మీరే పథకం ప్రకారం ఈ దాడికి ప్రోత్సహించారా? జవాబు చెప్పాలి.స్వాతంత్ర్య సంగ్రామం నుంచి ఈనాటి వరకు వెరవకుండా దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన వారసత్వ నిలయం భారతీయ జనతా పార్టీ.కాంగ్రెస్ నాయకుల విమర్శలకు గతంలో ప్రధాని నరేంద్ర మోదీ గారు స్వయంగా సమాధానం చెప్పారు.కాంగ్రెస్ నాయకుల అనవసర విమర్శలు, తిట్లే తమకు నిజమైన ఆశీర్వాదాలని, వారి విమర్శలను డైజెస్ట్ చేసుకుని మరింత శక్తివంతమవుతున్నామని, దేశాన్ని మరింత పురోగమింపజేయడమే మా ఎజెండా అని కాంగ్రెస్ నాయకుల తిట్లకు తగిన రీతిలో సమాధానం ఇచ్చారు. అది పరిపక్వత అంటే. దాడులకు పాల్పడితే చిల్లర నాయకులవుతారు తప్పితే పెద్ద నాయకులు కారనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలి.అతితక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణమైన అవిశ్వాస్ని, నిరసనను వ్యక్తం చేస్తున్న సందర్భంలో.. చీ ఈయనా మా సీఎం అని అనుకుంటున్నారు. దీని నుంచి డైవర్ట్ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ భౌతిక దాడులకు పాల్పడుతోంది.ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్టానానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలు ఏవగింపుగా ఉన్నాయి. అపాయింట్ ఇవ్వడం లేదు. అందుకే వారి మెప్పుకోసం ఈ దాడులు. కాంగ్రెస్ గూండాల దాడిలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ఎస్సీ మోర్చా నాయకులు నందు సహా అనేక మంది కార్యకర్తలకు గాయాలయ్యాయి.ఈ దాడికి సంపూర్ణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలి.ఇది రాష్ట్ర ప్రభుత్వకు సంబంధించిన ఇంటలిజెన్స్ వ్యవస్థ ఫెయిల్యూర్ నా లేక పథకం ప్రకారం చేశారా సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ దాడి ఘటన పట్ల బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి.రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశ అభివృద్ధి సాధ్యమని భావించి ప్రధాని నరేంద్ర మోదీ గారు రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ సమగ్ర అభివృద్ధే ఎజెండాగా భావించి నిధులు కేటాయిస్తున్నారు..తెలంగాణ రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం దోహదపడుతోంది..రూ. 415 కోట్లతో చర్లపల్లి రైల్వే టెర్మినల్ నిర్మాణం, రూ. 700 కోట్ల పైచిలుకు నిధులతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ, రూ. 450 కోట్లకు పైగా నిధులతో కాచిగూడ రైల్వేస్టేషన్ ఆధునీకరణ, రూ. 350 కోట్ల నిధులతో నాంపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి చేస్తోంది.స్వాతంత్ర్య దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా చర్లపల్లి రైల్వే టెర్మినల్ నిర్మాణం జరిగింది.కానీ ఆ మీటింగ్ కి రాకుండ ఒవైసీల మెప్పు కోసం వాళ్ళ దగ్గరికి వెళ్ళాడు. ఆ వేదిక మీద నుండి మోదీ గారిని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామికంగా చేస్తున్న దాడులకు మూల్యం చెల్లించక తప్పదు.మా కర్తవ్యం దాడి చేయం కానీ .. దాడులకు ప్రతిదాడి మాత్రం చేస్తాం అని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుల వెకిలిచేష్టలకు, దాడులకు గుణపాఠం చెప్పాలని తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామికవాదులను విజ్ఞప్తి చేశారు.దాడి ఘటన పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీపీ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దాడికి ప్రణాళికలు రూపొందించిన వారిని గుర్తించి, వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీ ని కోరారు.

### బిజెపి కార్యాలయంపై
## దాడి చేసిన వారిపై చర్యలేవి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బిజెపి రాష్ట్ర కార్యాలయంతో దాడి చేసిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ కార్యకర్తల దాడిని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఖండించారు. మంచిదే. కాని, దాడికి పాల్పడిన వారిపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? పోలీసుల వైఫల్యంతోనే కాంగ్రెస్ కార్యకర్తలు, గూండాల దాడి జరిగింది. ఈ దాడి పట్ల శాంతియుతంగా నిరసనకు దిగితే మా పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడితో పాటు మరికొంతమంది బిజెపి నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. మరి, దాడికి పాల్పడిన వారిని ఎందుకు అరెస్ట్ చేయడంలేదు? మేం రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటాం. కాంగ్రెస్ నాయకులు కేవలం రాజకీయాల కోసం రాజ్యాంగ పుస్తకాన్ని చూపిస్తారు. చేసేది మాత్రం రౌడీయిజం. ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు.

### 1,045 మంది ఖైదీలకు ఉచిత న్యాయసలహా
## జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా

తెలంగాణ బ్యూరోప్రతినిధి: గతేడాది 41,138 మంది ఖైదీలు జైలులో ఉన్నారని తెలంగాణ జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా అన్నారు. జైళ్ల శాఖ వార్షిక నివేదికను ఆమె విడుదల చేశారు.

హత్య కేసుల్లో 2,754 మంది శిక్ష అనుభవిస్తున్నారని చెప్పారు. 1,045 మంది ఖైదీలకు ఉచిత న్యాయ సలహా సేవలు అందించినట్లు చెప్పారు. పోక్సో కేసుల్లో 3,655 మంది పురుషులు, 94 మంది మహిళలు జైళ్లలో ఉన్నట్లు పేర్కొన్నారు.

నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్(ఎన్డీపీఎస్) కేసుల్లో 5,999 మంది పురుషులు, 312 మంది మహిళలు జైళ్లలో ఉన్నారని వివరించారు.

చట్ట ప్రకారమే అల్లు అర్జున్ను విడుదల చేశాం

2024లో కోర్టు విచారణలో 30,153 కేసులున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 483 మందిని జైలు నుంచి విడుదల చేశాం.

303 మందికి పెరోల్ ఇచ్చాం.

ఈ-ములాఖత్ ద్వారా ఖైదీల కుటుంబ సభ్యులతో వీడియో కాల్ మాట్లాడే అవకాశం కల్పించాం.

2,650 మంది ఖైదీలకు నైపుణ్య శిక్షణ ఇప్పిచ్చాం.

12,650 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాం. సినీనటుడు అల్లు అర్జున్ విడుదల విషయంలో జైళ్ల శాఖలో ఎలాంటి లోపం లేదు. చట్ట ప్రకారమే ఆయన్ను విడుదల చేశాం అని డీజీ సౌమ్యా మిశ్రా అన్నారు.

### కేటీఆర్ విచారణకు సిసి కెమెరాలు వాడండి
## హైకోర్టు ఆదేశాలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఫార్ముల ఈ కార్ రేస్ కేసులో హైకోర్టు తీర్పుతో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ నేపథ్యంలో హైకోర్టులో లంచ్మోషన్ పిటిషన్ దాఖలు చేశారు కేటీఆర్. ఫార్ములా ఈ రేస్ కేసులో ఏసీబీ విచారణకు లాయర్ను అనుమతించాలని కోరుతూ లంచ్ మోహన్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్ను హైకోర్టు అనుమతించింది. ఈ పిటిషన్పై మధ్యాహ్నం విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి కీలక ఆదేశాలు ఇచ్చారు. సీసీ టీవీ పర్యవేక్షణలో కేటీఆర్ విచారణ జరపాలన్న న్యాయస్థానం.. విచారణ జరుగుతుండగా లైబ్రరీ రూంలో లాయర్ కూర్చునేందుకు హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ ఓగదిలో, లాయర్ మరో గదిలో ఉండాలని హైకోర్టు సూచించింది. ఆడియో, వీడియో రికార్డింగ్కు హైకోర్టు అనుమతివ్వలేదు. అయితే.. ఏమైనా అభ్యంతరాలుంటే కోర్టుకు రావొచ్చన్న హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు. ఇదిలా ఉండగా.. ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ క్వాష్ పిటిషన్పై హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఏసీబీ కేసును కొట్టివేయాలని కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత, ఆ తీర్పుపై న్యాయ నిపుణులతో సలహాలు తీసుకుని సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు నిర్ణయించుకున్నారు.

# సీఆర్ సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ కోతలు

- తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు
- కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు, కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, ప్రశ్నించినవారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా నిలిచినట్లు గుర్తు చేస్తూ, ఉద్యమకాలపు జ్ఞాపకాలు తాజా డైరీలో ఉంటాయన్నారు.


బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం లక్ష్యం నేటి డైరీ ఆవిష్కరణ బీఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తేవడానికి ఉపయోగపడాలని హరీష్ రావు ఆకాంక్షించారు. కేసీఆర్ సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ కోతలు పెడుతోందని విమర్శిస్తూ, దీనిపై ప్రశ్నించినందుకు రేవంత్ రెడ్డి తనపై కేసులు పెట్టారని తెలిపారు. కేటీఆర్పై కూడా కేసులు పెట్టి కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నట్లు ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహం, తెలంగాణ లోగో వంటి అంశాలను కూడా కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ కోసం వాడుకుంటోందని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు రేవంత్ రెడ్డి రైతుబంధు పథకాన్ని ఎగ్గొట్టారని, పెళ్లికి ఇచ్చే కల్యాణ లక్ష్మీ పథకాన్ని పిల్లలు పుట్టాక ఇస్తామనే విధంగా మార్చారని ఎద్దేవా చేశారు. రేవంత్ సీఎం అయితే పింఛన్లు పెంచుతానని చెబుతున్నా, పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో మాత్రం ఇచ్చిన మాట ప్రకారం 4,000 రూపాయలు అందజేస్తున్నారని గుర్తుచేశారు. అసత్య ప్రచారాలపై స్పందన కాంగ్రెస్ పార్టీ అప్పులపై అసత్య ప్రచారాలు చేస్తోందని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదికి 40 వేల కోట్ల అప్పులు మాత్రమే చేసిందని, కాంగ్రెస్ హయాంలో ఏడాదికి లక్షా 40 వేల కోట్ల అప్పులు జరిగాయని పేర్కొన్నారు. కేటీఆర్కు మద్దతు లగచర్ల గిరిజన రైతులకు కేటీఆర్ అండగా నిలిచారని హరీష్ రావు ప్రశంసించారు. కేటీఆర్కు ఆపద వచ్చినప్పుడు బీఆర్ఎస్ మొత్తం అండగా ఉంటుందని తెలిపారు. రేవంత్ రెడ్డి గ్రాఫ్ పడిపోతున్నందువల్లే కేటీఆర్పై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాలకు నిధుల ఎక్కడ? బడా కాంట్రాక్టర్లు, ఢిల్లీకి మూటలు పంపడానికి నిధులు ఉన్నాయా? సంక్షేమ పథకాలకు మాత్రం పైసా లేదు, అంటూ హరీష్ రావు కాంగ్రెస్ నాయకత్వాన్ని నిలదీశారు. ఈ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చే లక్ష్యంతో మరింత దూకుడుగా వ్యవహరించనుందని స్పష్టమైంది.

### మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు
# సీఎం రేవంత్కు ఆహ్వానం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జనవరి 13 నుంచి జరిగే ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి, దేవాదాయశాఖ తరఫున ఆహ్వానపత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, సిబ్బంది స్వామి వారి తీర్థప్రసాదాలను అందించి, శేష వస్త్రాలతో సత్కరించగా, ఆలయ అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికు వేదాశీర్వచనం అందించారు. జానపదుల జాతరగా ఖ్యాతికెక్కిన ఐనవోలు మల్లన్న బ్రహ్మోత్సవాల వైభవాన్ని, దేవాలయ చారిత్రక నేపథ్యాన్ని, ఆలయ ప్రాశస్త్యాన్ని ఆలయ సిబ్బంది, అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. అంతకుముందు వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు, అర్చకులు హైదరాబాద్ లోని జూబ్లిహిల్స్ లో మంత్రి కొండా సురేఖ గారిని వారి నివాసంలో కలిసి మల్లన్న బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఆలయ సిబ్బంది మంత్రి కి మల్లికార్జున స్వామి వారి తీర్థప్రసాదాలను అందించి, శాలువాతో సత్కరించారు. అర్చకులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం జాతర ఏర్పాట్ల పై ఆలయ ఈవో మంత్రి సురేఖకి వివరించారు. జనవరి 13 నుంచి ఉగాది పర్వదినం వరకు వైభవోపేతంగా నిర్వహించే మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు దేవాదాయ, పోలీస్, విద్యుత్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, ఆర్టీసి తదితర శాఖలు చేపడుతున్న పనుల వివరాలను మంత్రి కి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ జాతరను విజయవంతం చేయాలని సూచించారు. భక్తులకు సౌకర్యాల కల్పనలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఈవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కిరణ్ కుమార్, ప్రధానార్చకులు రవీందర్ శర్మ, అర్చకులు నరేష్ శర్మ, భాను ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ విచారణకు హాజరైన అర్వింద్ కుమార్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఫార్ములా ఈ-రేసు కేసులో ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో ఆయన ఏ2గా ఉన్నారు. నిధుల బదలాయింపులో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. తన పరిధిలో ఉన్న హెచ్ఎండీఏ నుంచి ఎఫ్ఈవో(ఫార్ములా-ఈ ఆపరేషన్స్)కు హెచ్ఎండీఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బీఎల్ఎన్ రెడ్డి ద్వారా నిధులు బదిలీ చేసినట్లు సమాచారం. అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశాలతోనే నిధులు బదిలీ చేసినట్లు గతంలో అర్వింద్ కుమార్ ప్రభుత్వానికి వివరణ ఇచ్చారు. ఆయన వాంగ్మూలాన్ని ఏసీబీ అధికారులు నేడు రికార్డు చేయనున్నారు.

**ఈడీ ముందుకు బీఎల్ఎన్ రెడ్డి** : మరోవైపు పార్ములా-ఈ రేసు కేసులో బీఎల్ఎన్ రెడ్డి ఈడీ విచారణకు హాజరయ్యారు. రేసు జరిగినప్పుడు ఆయన చీఫ్ ఇంజినీర్గా ఉన్నారు. రూ. 45.71 కోట్లు విదేశీ సంస్థకు బదిలీ చేసిన వ్యవహారంలో ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఏసీబీ కేసు ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసింది.

## ఏఐసీసీ అంత ఫేక్ న్యూస్ పెడ్లర్లే



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఏఐసీసీ ఫేక్ న్యూస్ పెడ్లర్లతో నిండిపోయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా లబ్ధి పొందలేదన్నారు. సాధికారత కల్పించడానికి బదులుగా వారిపై దాడుల చేశారని, ఇళ్లను పడగొట్టారని ఆరోపించారు. ఇది పాలన కాదు.. మహిళలపై వ్యవస్థీకృత క్రూరత్వం అని మండిపడ్డారు. తెలంగాణలో ఏడాది వినాశకరమైన కాంగ్రెస్ పాలనలో అత్యాచార కేసులు 28.94 శాతం, మహిళల హత్యలు 13 శాతం, కిడ్నాప్లు 26 శాతం పెరిగాయి. ఆ పార్టీ వాగ్దానం చేసిన భద్రత ఎక్కడ ఉంది? మహిళల ప్రాథమిక గౌరవం కూడా దాడికి గురవుతోంది. కాంగ్రెస్ హయాంలో 10 వేల మంది బహిరంగ ప్రదేశాల్లో వేధింపులకు గురయ్యారు. కాంగ్రెస్.. దోపిడీదారులు, విధ్వంసకారులు, అబద్ధాల పార్టీగా మారింది అని బండి సంజయ్ పేర్కొన్నారు.

### 25 వేల గ్రామ పంచాయతీ సిబ్బందితో
# భారీ 'బహిరంగ సభ'

**తెలంగాణ రాష్ట్ర కారోబార్ అండ్ సిబ్బంది అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాదుల శ్రీకాంత్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి : హైదరాబాద్ నగరంలో త్వరలో 25 వేల మందితో గ్రామ పంచాయతీ సిబ్బంది కలసి భారీ 'బహిరంగ సభ'ను నిర్వహించ తలపెట్టినట్లు తెలంగాణ రాష్ట్ర కారోబార్ అండ్ సిబ్బంది అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కారోబార్ అండ్ సిబ్బంది అసోసియేషన్ కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్-2025ను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ సభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు మండలాలు, గ్రామాల నుండి కారోబర్లు, బిల్ కలెక్టర్లతో పాటు అన్ని కేటగిరీల సిబ్బంది పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు. సభకు వేలాదిగా పంచాయతీ ఉద్యోగులు తరలిరావాలని సభ తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు తేలుకంటి మురళి, స్వామి, విజయ్ కుమార్, రాజేందర్, అశోక్, ప్రభాకర్, శ్రీనివాస్, బాబు గౌడ్, మురళి, నాగేష్, నరసింహులు, నారాయణ, వెంకన్న, శివాజీ, ప్రశాంత్, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.



# పందానికి కోడి రెఢీ

## తెలుగు రాష్ట్రాలలో కొనసాగనున్న సంప్రదాయం
## చట్ట విరుద్ధమే అయినా అడుగులు అటువైపే...

**సంక్రాంతి వచ్చిందంటే చాలు పల్లెల్లో సందడి అంతా ఇంతా కాదు. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో అయితే ఈ హడావుడి ఓ రేంజ్లో ఉంటుంది. ఎక్కడెక్కడి నుంచో చిన్నాపెద్దా, ఆడామగా తేడాలేకుండా పొలోమని వచ్చేస్తారు. కారణం.. అందరినీ ఆకర్షించే కోడిపందేలు. ఈ మూడ్రోజుల పండగ ప్రత్యేకత.. ప్రత్యేక ఆకర్షణ ఇదే. మరో నెలరోజుల్లో ఈ సందడి ప్రారంభం కానుంది. కాలు దువ్వడానికి కోళ్లు.. పందెం రాయుళ్లు రెడీ అయిపోతున్నారు . మరిన్ని వివరాలలోకి వెళితే...**


.

సంక్రాంతి పండుగకు గ్రామీణ ప్రాంతాల్లో నూతన శోభ సంతరించుకుంది. అదేసమయంలో ఇతర ప్రాంతాల్లో నివాసం ఉండేవారు రావడంతో పల్లెసీమలు కళకళలాడుతున్నాయి. అయితే సంప్రదాయం పేరుతో ఆటల పోటీలు, సంక్రాంతి సంబరాలకు అంతా సన్నద్ధయ్యారు. సంక్రాంతి పండుగలో డూడూ బసవన్నలు, రంగవల్లులు, హరిదాసులు, భోగిమంటలు, పిండివంటలు ఎంత ప్రాధాన్యత కలిగినవో.. కోడి పందేలకు కూడా అంతే ప్రాధాన్యత ఉంటుంది.. గట్టిగా చెప్పాలంటే.. సంక్రాంతి సందడిలో కోడిపందేలే కీలంకంగా మారాయి కూడా.. ఆంధ్రలో సంక్రాంతికి కోడిపందేలకు మహిళలు సైతం వెళ్లి పందేలు కాస్తారంటే ఎంతటి క్రేజ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.. అలాంటి ఆంధ్రా సంక్రాంతి కోడి పందేలకు నగరం నుంచి పందెం రాయుళ్లతో పాటు కోళ్లు కూడా వెళుతున్నాయి..

సందట్లో సడేమియా అన్నట్లు తీర ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో కోడిపందేల వేసేందుకు కొందరు సన్నద్ధమయ్యారు. అయితే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు అప్రమత్తమ య్యారు. కోడి కత్తులు తయారు చేసేవారు, పందేలు వేసేవారితోపాటు గతంలో పందేలు వేస్తూ దొరికిన వారిపై ఇప్పటికే బైండోవర్ చేశారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అయితే అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొన్ని మైదాన ప్రాంతాల్లో గుట్టుగా కోడిపందేలు సాగుతున్నాయి. గత ఏడాది పోలీసుల కనుసన్నలలో జరిగిన ప్రాంతాల్లో తిరిగి పందేలు వేసేందుకు బరులు సిద్ధంగా ఉన్నాయి.

### రెడీ అవుతున్న బరులు

జనవరి నెల మొదటి నుంచే సంక్రాంతి కోళ్ల పందాలకు బరులు సిద్ధం చేస్తుంటారు. వందల ఎకరాల్లో బరులు గీస్తూ సకల సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నారు. కోడి పందాల బరి, చుట్టూ వీక్షించేందుకు స్టేజీలు, పార్కింగ్ ఏర్పాట్లు, ఫుడ్ స్టాల్స్, ఇ ల ాసకల హంగులు సిద్ధం చేస్తారు. ఇక బరిలో దిగే కోడి పుంజుల ధరలు రూ.5 లక్షల వరకూ పలుకుతున్నాయి. ప్రస్తుతం పండుగ దగ్గర్లో వీటి ధర మరింత పెరిగే అవకాశం ఉంది. లక్షలు పెట్టి కోడి పుంజులు కొని కోట్లలో పందాలు వేయడం గోదావరి జిల్లాల్లో చూస్తుంటాం. కోడి పందాలు చూసేందుకు సినీ, రాజకీయ ప్రముఖులు గోదావరి జిల్లాలకు క్యూ కడతారు.



### పందానికి సన్నద్ధం :

నెమలి, అబ్రాస్, పింగళ, పర్ల, మైల, డేగ, పచ్చకాకి, కొక్కిరాయి, రసంగి, సీతువ తదితర జాతులకు చెందిన రెండేళ్ల వయసున్న కోళ్లను పందేలకు సిద్ధం చేస్తారు. గుడ్లు, బాదంపప్పు, మటన్, జీడిపప్పు, రాగులు, సజ్జలు ఆహారంగా పెడతారు. బరువు పెరగకుండా చురుగ్గా పోరాటం చేసేలా ఈ మేత తినిపిస్తారు. పొగరు పెరగడానికి అశ్వగంధ పొడి పట్టిస్తారు. బికాంప్లెక్స్ మాత్రలు నీటిలో వేసి తాగిస్తారు. వాతం చేయకుండా కస్తూరి మాత్రలు తమలపాకులో చుట్టి పెడతారు. 90 రోజుల పాటు ఇదే తరహా ఆహారం అందిస్తారు. చెప్పాలంటే కోళ్లను ఇంట్లో బాలింత కంటే భద్రంగా చూస్తారు. స్నానానికి, తాగేందుకు వేడి నీటినే వాడతారు. అలుపు నియంత్రణ కోసం నీళ్లలో వదిలి వారానికి ఒకసారి ఈత కొట్టిస్తారు. వేగంగా తరుముతూ పరిగెత్తిస్తారు. పందెం పుంజుల జాతి, రంగు, పోరాడే విధానాన్ని బట్టి ధరను నిర్ణయిస్తారు. ప్రస్తుతం పుంజుల కోసం అడ్వాన్సులు ఇచ్చి వెళ్లగా..మరికొందరు నేరుగా తమకు కావాల్సిన పుంజులను ఎంచుకుని కొనుగోలు చేస్తుంటారు. దీంతో పాటు పండుగకు పందేలు జరిగే ప్రాంతాలకు వెళ్లి అక్కడా నేరుగా కూడా విక్రయిస్తుంటారు.

### వీటి ఫుడ్ కాస్ట్లీ గురు

పందెం రాయుళ్లు ఏడాది పొడువునా వీటికి ప్రత్యేక మెనూతో వాటిని ఇంట్లో పిల్లల మాదిరిగా పెంచుతూ ఉంటారు. బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా, పప్పు ప్రత్యేకంగా చేసి కొన్ని జాతుల పుంజులకైతే వాటిని మిక్సి చేసి పౌడర్ మాదిరిగా కలిపి పుంజులకు పెడుతూ ఉంటారు. ఇలా ఏడాదంతా పెంచి చివరిగా ఈ సంక్రాంతి సమయంలో పందానికి సై అంటారు.

ప్రధానంగా ఇలా ఏడాదంతా పెంచిన కోడి పుంజులు కచ్చితంగా పందెం కొడతాయని ఒక నమ్మకంతో పందెం రాయుళ్లు ముందుకు వెళుతూ ఉంటారు. ఇదంతా ఒక ఎత్తు అయితే గెలిచిన ఓడిన దాని మాంసం రుచి వేరబ్బా అంటూ పందెం రాయులే కాదు సాధారణ ప్రజలు కూడా వాటిని కొనుగోలు చేసేందుకు పందెం జరిగే ప్రాంతాలకు వెళుతూ ఉంటారు. దానినే కోస అని పిలుస్తూ ఉంటారు. ఈ కోసమాంసం అత్యంత రుచిగా ఉండటంతో పండుగలో కోసమాంసం ఉంటే చాలు అన్న తరుణంలో ఈ మాంసం తినేందుకు ఎక్కువగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొగ్గుచూపుతారు.

## అనధికార అనుమతులు

ఏపీలోని గోదావరి జిల్లాలు, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకుతాయి. కోళ్ల పందాలు, ఎడ్ల పందాలు, రంగుల హరివిల్లులతో గ్రామగ్రామాన సంబరాలు కన్నుల పండుగగా జరుగుతాయి. సంక్రాంతి వేడుకల్లో కోడి పందాలకు ఓ ప్రత్యేకత ఉంది. సంక్రాంతి మూడు రోజులు ఏపీలోని చాలా జిల్లాల్లో భారీగా కోడి పందాలు నిర్వహిస్తారు. ఈ పందాల్లో వందల కోట్లు చేతులు మారతాయి. సంక్రాంతి రోజుల్లో నిర్వహించే పందాలకు ఏడాది ముందు నుంచే కోడి పుంజులను సిద్ధం చేస్తారు. గోదావరి జిల్లాల్లో రకరకాల పేర్లతో పిలిచే కోడిపుంజులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తుంటారు. బరిలో పోటీ పడే కోళ్లకు ప్రత్యేక ఆహారం కూడా పెడతారు. కోడి పందాల నిర్వహణ చట్టరీత్యా నేరమని పోలీసుల ప్రకటన, అనధికార అనుమతులు ఏటా జరిగే తంతులో భాగమే.

## కోడిపుంజులకువయాగ్రా



సంక్రాంతి సీజన్ లో పుంజులకు దెరాణిఖెత్ అనే వైరల్ వ్యాధి సోకి వాటిని బలహీనపరిచింది. దీంతో పెంపకందారుల్లో ఆందోళన చెందుతున్నారు. కోడిపుంజులు బలహీనపడకుండా...తెగుళ్ల నుంచి కోలుకునేందుకు వయాగ్రా, షిలాజిత్, విటమిన్ల కాక్టెయిల్తో కూడిన ఆహారం అందిస్తున్నారు. వీటితో కోడిపుంజులు తాత్కాలికంగా బలంగా తయారవుతాయి కానీ భవిష్యత్తులో హాని తప్పదని పశువైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వాటిని మనుషులు తింటే వారికి ఆరోగ్య సమస్యలు వస్తాయని అంటున్నారు.

### సంక్రాంతి కల్లా రూ.25 కోట్ల మేర అమ్మకాలు

ఆయిల్పాం తోటలు మొదలు, చెరువు గట్లు, పొలాలు తదితర ప్రాంతాల్లో కోళ్ల పెంపకాలు జరుగుతాయి. పందెం రాయుళ్లు పెంపకందారులతో ఒప్పం దం చేసుకుని ప్రత్యేకంగా కోళ్లను పెంచుతారు.అడ్వాన్సు చెల్లించి వారు ఇక్కడకు వచ్చే నాటికి సిద్ధం చేసేలా ఒప్పందాలు చేసుకుంటున్నారు. కోడిపుంజు రంగు, ఎత్తును బట్టి ఒక్కో పుంజును రూ.25 వేల నుంచి రూ.3 లక్షల వరకు వాటి ధర పలుకుతుంది. సంక్రాంతి కల్లా వీటి అమ్మకాలు రూ.25 కోట్లకు పైనే జరిగే అవకాశం ఉంటుంది.

### అధికార పార్టీ నాయకుల అండతో...

పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటనలు చేసినప్పటికీ అనేక ప్రాంతాల్లో కోడిపందేల బరులు నడుస్తున్నాయి. పందేల నిర్వాహకులకు అధికార పార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు సమాచారం. దీంతో పోలీసులు సైతం ఆ ప్రాంతాలకు వెళ్లలేని పరిస్థితి. ఆయాప్రాంతాల్లో పోలీసులు అటువైపు కూడా చూడకుండా ఉండేందుకు ముందుగానే నాయకుల సిఫార్సులతోపాటు మామూళ్లు భారీగా అందినట్లు తెలుస్తోంది.

## కాలు దువ్వుతున్న విదేశీ పుంజులు

కత్తి కట్టి బరిలో దించేందుకు కోడి పుంజులను రెడీ చేస్తున్నారు. నెమలి, పర్లా, డేగ, కాకి డేగ, కేతువా రంగును బట్టి వివిధ పేర్లతో కోడిపుంజులను పిలుస్తారు. ఈ పుంజులకు బాదం, పిస్తాతో పాటు మాంసం కూడా ఆహారంగా పెడతారు. ఈ పందాల్లో దేశవాళీ పుంజులకు మంచి గిరాకీ ఉంటుంది. సంక్రాంతి పండుగ సమయాల్లో ఈ కోళ్ల లక్షల ధరకు కొనుగోలు చేసి పందాలు వేస్తుంటారు. అయితే ఈ ఏడాది విదేశీ పుంజులు సైతం బరిలో దిగేందుకు కాలుదువ్వుతున్నాయి. విదేశీ జాతులైన పెరు కోడిపుంజులను బరిలో దించేందుకు పందెంరాయుళ్లు సిద్ధమయ్యారు. పెరు జాతి పుంజులు దేశవాళీ పుంజుల కన్నా తక్కువ ఎత్తులో ఉంటాయి. కానీ వేగంలో పెరు జాతి దూసుకుపోతుంది. ప్రత్యర్థి పుంజు దెబ్బకు దొరక్కుండా పోరాడుతుంది. అందుకు ఈసారి పందెంరాయుళ్లు విదేశీ పుంజుల వైపు మెగ్గుచూపుతున్నారు.






## ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులు పాకిస్థాన్ కోల్పోనుందా?

ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కి ఒక పెద్ద సమస్య ఎదురవుతోంది. ప్రపంచ క్రీడ ప్రపంచంలో పాకిస్థాన్ అవమానకరంగా నిలిచే అవకాశం రాబోతుంది. పాకిస్థాన్ త్వరలో ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీని ఆతిథ్యం కొనసాగించడం లేదా తప్పించడం అనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం కానుంది. అయితే, ఇందుకు పాకిస్థాన్ లోని మూడు ప్రధాన క్రికెట్ స్టేడియాలు లాహోర్, రావల్పిండి, కరాచీలో ఏర్పాట్లు ఇంకా పూర్తి కాలేదు. ఈ మూడు స్టేడియాలు ఇప్పటికే అంతర్జాతీయ క్రీడలు నిర్వహించేందుకు సిద్ధం కావాల్సి ఉంది. అయితే, గడాఫీ స్టేడియం వంటి కొన్ని ప్రధాన వేదికలు ఇంకా పూర్తిగా సిద్ధం కాలేదు. ఈ వేదికలపై నిర్మాణాలు ఇంకా కొనసాగుతున్నాయి. గ్రౌండ్ లో ఫ్లడ్ లైట్లు, షెడ్లు, అభిమానుల కోసం కుర్చీలు వంటి అంశాలు సన్నాహాలు చేయాల్సి ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ఇంకా 40 రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో, వచ్చే వారం ఐసీసీ అధికారులు పాకిస్థాన్లోని వేదికలను తనిఖీ చేయనున్నారు. అయితే, ఇదివరకే పీసీబీకి సరైన సమయానికి వేదికలు సిద్ధం చేసేందుకు గడువు ఇచ్చారు. అయితే, ఈ గడువును మించితే ఐసీసీ నిర్ణీత చెక్లిస్ట్ ప్రకారం వేదికలు సిద్ధంగా లేకుంటే, ఛాంపియన్స్ ట్రోఫీ మొత్తం పాకిస్థాన్ నుండి దూరం చేయవచ్చు. అప్పుడు, టోర్నీ మొత్తం యూఏఈలో నిర్వహించబడుతుంది. ఇక, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఐసీసీతో పెద్ద యుద్ధాన్ని చేసిన సంగతి తెలిసిందే. భారత్తో క్రికెట్ మ్యాచ్లు ఆడేందుకు పీసీబీ దర్యాప్తు చేసినా, బీసీసీఐ అందుకు నిరాకరించింది. ఆ తరువాత, పీసీబీ హైబ్రిడ్ మోడల్ను అంగీకరించి.. టీమిండియా మ్యాచ్ లు దుబాయ్లో ఆడేలా నిర్ణయించుకుంది. ఇప్పుడు, ఛాంపియన్స్ ట్రోఫీ యూఏఈకి మారితే.. పాకిస్థాన్ ప్రతిష్టను మరింతగా బలహీనపర్చే అవకాశం ఉంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ముందు ఉన్న సవాళ్లు, నిర్మాణ పనులలో ఆలస్యం, అంతర్జాతీయ క్రికెట్ సమాజంలో పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే పాకిస్థాన్కు ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులు కోల్పోవడం అనేది పెద్ద విషయమే అవుతుంది.

## టీమ్ఇండియా ప్రదర్శనపై
# త్వరలో బీసీసీఐ రివ్యూ..



బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమ్ఇండియా పేలవ ప్రదర్శనతో దారుణంగా విఫలమైంది. 1-3 తేడాతో సిరీస్ను కోల్పోయింది. దీంతో డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరే అవకాశాలు గల్లంతయ్యాయి. మరోవైపు సీనియర్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లి ఆటతీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ , అతడి సహాయక సిబ్బంది పాత్ర పైనా పలువురు ప్రశ్నలు లేవనెత్తారు.

ఈనేపథ్యంలో టీమ్ఇండియా తాజా ఫలితాలపై బీసీసీఐ సమీక్ష చేపట్టనున్నట్లు సమాచారం. పలువురిపై కఠిన చర్యలకు దిగనుందని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే.. అలాంటిదేమీ లేదని తాజా సమాచారం.

బీసీసీఐ త్వరలోనే రివ్యూ మీటింగ్ ఏర్పాటుచేయనుందని.. అయితే.. కోచ్తోపాటు, సీనియర్లపైనా ఎలాంటి చర్యలు ఉండబోవని ఓ మీడియా కథనం పేర్కొంది. అవును.. రివ్యూ మీటింగ్ ఉంటుంది. అయితే.. ఎవరినీ జట్టు నుంచి తొలగించరు. బ్యాటర్ల పేలవ ప్రదర్శనకు కోచ్పై చర్యలు తీసుకోలేం. గౌతమ్ గంభీర్ కోచ్గా కొనసాగుతాడు. అలాగే విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఇంగ్లాండ్ సిరీస్ ఆడతారు. ప్రస్తుతం టీమ్ఇండియా దృష్టి అంతా త్వరలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీపైనే ఉంది అంటూ ఓ బీసీసీఐ అధికారి చెప్పినట్లు ఆ మీడియా కథనం పేర్కొంది.టీమ్ఇండియా రెండోసారి టీ20 ప్రపంచకప్ సాధించడంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఎంతో కీలకంగా వ్యవహరించారు. ఆ తర్వాత ఫామ్నందుకోవడంలో విఫలమవుతున్నారు.

ఆటగాళ్లు, జట్టు ప్రదర్శనలపై త్వరలోనే సమీక్ష జరగనున్నట్లు.. అయితే జట్టు ఓటములకు ప్రధాన కోచ్ను నిందించలేమని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పాకిస్థాన్ ఆతిథ్యమిచ్చే ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్, కోహ్లిలకు అవకాశం ఇస్తారని.. ఆ తర్వాత జూన్లో జరిగే ఇంగ్లండ్తో ఐదు టెస్టుల సిరీస్కు వీరిని కొనసాగిస్తారని తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ ఇంగ్లండ్తో స్వదేశంలో ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. జూన్లో ఇంగ్లండ్తో ఐదు టెస్టుల సిరీస్లో తలపడనుంది

.ఇక ఇటీవల ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో రోహిత్, కోహ్లి పేలవ ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరిచిన విషయం తెలిసిందే. కోహ్లి పెర్త్ టెస్టులో సెంచరీ మినహా రాణించిందేం లేదు.

ఆఫ్స్టంప్ ఆవల బంతిని వేటాడే తన బలహీనతను కొనసాగిస్తూ వికెట్లు సమర్పించుకున్నాడు. ఇలా ఈ సిరీస్లో ఎనిమిది సార్లు అతడు పెవిలియన్ బాట పట్టడం గమనార్హం. ఇక ఈ సిరీస్లో రోహిత్ ప్రదర్శన గురించి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది. అతడు ఆడిన మూడు టెస్టుల్లో చేసిన మొత్తం పరుగులు 31 మాత్రమే. మరోవైపు గంభీర్ కోచ్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం టీమ్ఇండియాకు ఆశించిన ఫలితాలు రావడం లేదు.

## రోహిత్ నాయకత్వంలోనే ఛాంపియన్స్ ట్రోఫీకి..!

ఆస్ట్రేలియా పర్యటనలో విఫలమైన భారత కెప్టెన్ రోహిత్ శర్మకు చివరి అవకాశం ఇచ్చేందుకు బీసీసీఐ సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టును ప్రకటించేందుకు సెలక్షన్ కమిటీ సమాయత్తమవుతోంది. ఇంగ్లండ్తో వన్డే, టీ20 సిరీస్లకు స్క్వాడ్లను ప్రకటించాల్సి ఉంది. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ మెగా టోర్నీకి ముందు టీమ్ఇండియా ఆడే చివరి వన్డే సిరీస్ కూడా ఇంగ్లండ్తోనే. ఈ క్రమంలో ఫామ్ను అందిపుచ్చుకోవడానికి ఇంగ్లండ్తో సిరీస్కు రోహిత్ను ఎంపిక చేస్తారా? లేదా? అనేది అనుమానంగా ఉంది. అతడికి విశ్రాంతి ఇచ్చి హార్దిక్కు సారథ్యం అప్పగిస్తారనే వార్తలు వచ్చాయి. కానీ, ఛాంపియన్స్ ట్రోఫీకి రోహిత్ నాయకత్వంలోనే భారత్ బరిలోకి దిగబోతోందని బీసీసీఐ వర్గాలు పేర్కొంటున్న వేళ.. ఇంగ్లండ్తో జరిగే సిరీస్కూ రోహిత్ను ఎంపిక చేస్తారని తెలుస్తోంది. 37 ఏళ్ల రోహిత్కు ఇదే చివరి ఐసీసీ టోర్నీ అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.



విరాట్ కోహ్లి కూడా..

ప్రస్తుతం భారత జట్టు సీనియర్ బ్యాటర్గా ఉన్న విరాట్ కోహ్లి ఫామ్ కూడా గొప్పగా లేదు. ఆసీస్పై తన స్థాయి ఆటను ప్రదర్శించలేకపోయాడు. దీంతో రోహిత్, విరాట్ టెస్టులకు గుడ్బై చెబుతారని అంతా భావించారు. కానీ, ఇప్పటివరకు అలాంటి ప్రకటన చేయలేదు. అయితే, వన్డే ఫార్మాట్లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి మాత్రం రోహిత్తోపాటు విరాట్ కోహ్లికి అవకాశం ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. గత వన్డే ప్రపంచకప్లో విరాట్ అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా నిలిచిన సంగతి తెలిసిందే. టెస్టు ఫామ్ను పక్కనపెడితే.. కోహ్లి ఆటపై బీసీసీఐ సెలక్టర్లు విశ్వాసం ఉంచే అవకాశం ఉంది.

సిద్ధమంటోన్న షమీ.. పంత్కు విశ్రాంతి ఇస్తారా?

మోకాలిలో వాపు కారణంగా ఆసీస్ సిరీస్కు దూరంగా ఉన్న సీనియర్ పేసర్ మహ్మద్ షమీ () తిరిగి జట్టులోకి రానున్నట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్తో సిరీస్లకు అతడిని ఎంపిక చేస్తారని సమాచారం. ఆ తర్వాత ఛాంపియన్స్లోనూ ఆడే అవకాశం లేకపోలేదు. ఐసీసీ టోర్నీల్లో అద్భుతమైన రికార్డు ఉన్న షమీ జట్టులో ఉంటే బౌలింగ్కు తిరుగుండదు. తాను సిద్ధమని ఇప్పటికే షమీ కూడా సోషల్ మీడియా వేదికగా వీడియోను పోస్టు చేశాడు. ప్రస్తుతం బుమ్రా పరిస్థితే కాస్త ఆందోళనకరంగా ఉంది. వెన్ను నొప్పి మళ్లీ తిరగబెట్టడంతో అతడు ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడటం సందిగ్ధంలో పడింది. ఒకవేళ బుమ్రా కూడా ఫిట్నెస్ సాధించి వస్తే.. భారత పేస్తో ప్రత్యర్థులకు ఇబ్బందులు తప్పవు. మరోవైపు ఇంగ్లండ్తో సిరీస్కు పంత్కు విశ్రాంతి ఇస్తారనే ప్రచారం జరుగుతోంది.

అప్పుడు తుది జట్టులో సంజూశాంసన్కు అవకాశం దక్కనుంది. జనవరి 12 లోపు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించాల్సి ఉంది. అయితే, ఇంగ్లండ్తో వన్డే సిరీస్ ఆడనున్న భారత జట్టే.. ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువని క్రికెట్ వర్గాల అభిప్రాయం.

## ఐసీసీ ర్యాంకింగ్స్.. టాప్-10లోకి రిషభ్ పంత్, బోలాండ్

ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్లో భారత బ్యాటర్ రిషభ్ పంత్ తిరిగి టాప్-10లోకి వచ్చాడు. ఆస్ట్రేలియాతో సిడ్నీ టెస్టులో రాణించిన అతను మూడు స్థానాలు మెరుగై 739 రేటింగ్ పాయింట్లతో 9వ స్థానంలో నిలిచాడు. సిడ్నీ టెస్టులో పంత్ తొలి ఇన్నింగ్స్లో 40, రెండో ఇన్నింగ్స్లో 33 బంతుల్లోనే 61 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. ఇక, ఆస్ట్రేలియా పేసర్ స్కాట్ బోలాండ్ ఏకంగా 29 స్థానాలు ఎగబాకి టాప్-10లోకి దూసుకొచ్చాడు. 745 పాయింట్లతో రవీంద్ర జడేజాతో కలిసి బోలాండ్ 9వ స్థానాన్ని పంచుకున్నాడు. భారత్తో జరిగిన చివరి టెస్టులో బోలాండ్ రెండు ఇన్నింగ్స్లో కలిపి 10 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు.

ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు.. ఆ ముగ్గురికి ఛాన్సు అనుమానాలు..!

మరోవైపు, జస్ప్రీత్ బుమ్రా భారత్ తరఫున అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బౌలర్గా నిలిచాడు. గత వారం 907 పాయింట్లతో ఉన్న బుమ్రా ఈ వారం ఒక పాయింట్ మెరుగుపర్చుకుని టాప్లోనే కొనసాగుతున్నాడు. 2016లో అశ్విన్ 904 రేటింగ్ పాయింట్లు సాధించగా.. బుమ్రా దాన్ని గత వారం అధిగమించిన విషయం సంగతి తెలిసిందే.

బ్యాటింగ్ విభాగంలో టాప్-5లో ఎలాంటి మార్పులు లేవు. జో రూట్, హ్యారీ బ్రూక్, కేన్ విలియమ్సన్, యశస్వి జైస్వాల్, ట్రావిస్ హెడ్ వరుసగా మొదటి ఐదు స్థానాల్లో ఉన్నారు. దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బావుమా మూడు స్థానాలు మెరుగై ఆరో ర్యాంకులో నిలిచాడు. పాక్ బ్యాటర్ బాబర్ అజామ్ ఐదు స్థానాలు ఎగబాకి 12వ ర్యాంకు అందుకున్నాడు. భారత బ్యాటర్లు శుభ్మన్ గిల్ ,విరాట్ కోహ్లి మూడేసి స్థానాలు డౌన్ అయి వరుసగా 23వ, 27వ ర్యాంకులకు పరిమితమయ్యారు. ఆసీస్తో చివరి టెస్టుకు దూరంగా రోహిత్ శర్మ



రెండు స్థానాలు దిగజారి 42వ ర్యాంకులో ఉన్నాడు.

సిరీస్.. పిచ్ రేటింగ్స్ వచ్చేశాయ్

ఇటీవల ముగిసిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ను ఆస్ట్రేలియా 3-1తో కైవసం చేసుకుంది. పెర్త్లో జరిగిన తొలి మ్యాచ్లో గెలిచి శుభారంభం చేసిన భారత్.. తర్వాత తడబడి సిరీస్ను చేజార్చుకుంది. ఈ ఐదు టెస్టులకు సంబంధించిన పిచ్ రేటింగ్స్ను ఐసీసీ తాజాగా ప్రకటించింది. పెర్త్, అడిలైడ్ ఓవల్, గబ్బా, మెల్బోర్న్ పిచ్లకు వెరీ గుడ్ అని, సిడ్నీ పిచ్కు సంతృప్తికరం అనే రేటింగ్ ఇచ్చింది. ఇంతకుముందు పిచ్ రేటింగ్ విధానం ఆరు కేటగిరీలుగా ఉండేది. 2023లో దీన్ని నాలుగుకు (వెరీ గుడ్, సంతృప్తికరం, అసంతృప్తికరం, అన్ఫిట్) కుదించారు.

### అంతర్జాతీయ క్రికెట్‌కు
## మార్టిన్ గప్టిల్ గుడ్ బాయ్



అంతర్జాతీయ క్రికెట్కు మరో స్టార్ ప్లేయర్ వీడ్కోలు పలికాడు. న్యూజిలాండ్కు చెందిన సీనియర్ బ్యాట్స్మెన్ మార్టిన్ గప్టిల్ తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించాడు. 2009లో అంతర్జాతీయ క్రికెట్లో అడుగు పెట్టిన గప్టిల్, గత రెండు సంవత్సరాల నుండి న్యూజిలాండ్ ప్లేయింగ్ జట్టులో స్థానం సంపాదించుకోకలేకపోతున్నాడు. 14 ఏళ్ల సుదీర్ఘ క్రికెట్ కెరీర్ను పూర్తి చేసిన గప్టిల్, న్యూజిలాండ్ తరఫున మూడు ఫార్మాట్లలో ఆడాడు. అయితే, గప్టిల్ ఇంకా టీ20 లీగ్ క్రికెట్లో ఆడుతూనే ఉంటాడు.

మార్టిన్ గప్టిల్, న్యూజిలాండ్ తరఫున అత్యధిక టీ20 పరుగులు చేసిన ఆటగాడు. అలాగే, 2015 వన్డే ప్రపంచకప్లో డబుల్ సెంచరీ సాధించి రికార్డ్ సృష్టించాడు. అలాగే వన్డేలో న్యూజిలాండ్ తరఫున అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడిగా కూడా రికార్డ్ ఉంది. తన రిటైర్మెంట్ను ప్రకటించిన గప్టిల్.. చిన్నప్పటి నుండి న్యూజిలాండ్ కోసం ఆడాలని నా కల ఉండేది. అలా నా దేశం కోసం 367 మ్యాచ్లు ఆడినందుకు నేను చాలా అదృష్టవంతుడిగా భావిస్తున్నాను అని చెప్పాడు. అలాగే, నాకు శిక్షణనిచ్చిన సహచరులు, కోచ్లు, ఇంకా నా మేనేజర్ లీన్నే మెక్గోల్డ్రిక్కు ధన్యవాదాలు తెలిపారు. మీరు చేసిన పనులన్నీ ఎప్పటికీ మరిచిపోనని అన్నారు.

మార్టిన్ గప్టిల్, న్యూజిలాండ్ తరఫున మొత్తం 198 వన్డేలు, 122 టీ20లు, 47 టెస్ట్ మ్యాచ్లు ఆడాడు. టెస్టుల్లో 17 హాఫ్ సెంచరీలు, 3 సెంచరీలతో 2586 పరుగులు చేశాడు. అలాగే వన్డేల్లో 7346 పరుగులతో, 41.73 సగటుతో 39 అర్ధ సెంచరీలు, 18 సెంచరీలు చేశాడు.

ఇంకా, టీ20లలో 3531 పరుగులు చేయడంతో పాటు 31.81 సగటుతో 2 సెంచరీలు, 20 అర్ధ సెంచరీలు చేశాడు. గప్టిల్ అంతర్జాతీయ క్రికెట్లో తన 14 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణానికి గుడ్ బాయ్ చెప్పడంతో క్రికెట్ ప్రపంచం అతనికి శుభాకాంక్షలు తెలియజేస్తోంది.

## సెలెక్టర్లకు భారీ సందేశాన్ని పంపిన షమీ



మహ్మద్ షమీ తన శిక్షణ, ప్రదర్శనతో 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టులో స్థానం కోసం బలంగా ఎదురుచూస్తున్నారు. గాయాల కారణంగా గతంలో ఆటకు దూరమైన షమీ, దేశవాళీ క్రికెట్లో అటు ఫిట్నెస్ ఇటు ఫామ్ను తిరిగి పొందారు. 2023 ప్రపంచ కప్లో భారత జట్టుకు ప్రధాన బౌలర్గా ఉన్న షమీ, సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే ట్రోఫీలలో ఆకట్టుకున్నారు. ఇది అతడిని సెలెక్టర్ల ముందుకు ప్రతిష్టాత్మకంగా నిలిపింది.

మహ్మద్ షమీ భారత జట్టుకు తన ప్రాబల్యాన్ని మరోసారి ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తున్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సమీపిస్తుండగా, షమీ తన ఫిట్నెస్, ప్రదర్శనతో సెలెక్టర్లకు గట్టి సందేశం పంపారు. గాయాల కారణంగా 2024లో అంతర్జాతీయ క్రికెట్కు దూరమైన షమీ, తాజాగా దేశవాళీ క్రికెట్లో సత్తా చూపుతూ జట్టులో తిరిగి స్థానం కోసం పావులు కదువుతున్నారు.

తాజాగా షమీ తన శిక్షణ వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ వీడియోలో, బెంగాల్ జట్టుతో కలిసి విజయ్ హజారే ట్రోఫీ కోసం చెమటలు చిందిస్తూ కనిపించారు. గతంలో గాయాల గురించి ఆందోళనలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం జరుగుతున్న ట్రోఫీ మ్యాచ్లలో ఆయన మేలైన బౌలింగ్ చేసి, జట్టుకు తన ప్రాముఖ్యతను చాటుకున్నారు.

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 11 వికెట్లు సాధించిన షమీ, విజయ్ హజారే ట్రోఫీలోనూ తన ఫిట్నెస్, ఫామ్ను కొనసాగిస్తున్నారు. మధ్యప్రదేశ్తో జరిగిన మ్యాచ్లో 42 పరుగులతో సత్తా చాటడం ద్వారా తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని కూడా నిరూపించారు. ఇది అతడిని నమ్మకమైన ఆల్రౌండర్గా నిలిపే అవకాశాన్ని పెంచింది.

34 ఏళ్ల మహ్మద్ షమీ, 2023 ప్రపంచ కప్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్.

ఇప్పుడు, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సెలక్షన్ కమిటీకి ఆయనను జట్టులోకి తీసుకోవడం ఓ అనివార్య నిర్ణయంగా మారుతోంది. జనవరి 12న భారత జట్టు ప్రకటించబడతుందని భావిస్తున్న తరుణంలో, షమీ తన ప్రదర్శనతో సెలెక్టర్లకు నిరూపణ చేస్తున్నాడు.

## అశ్విన్ రిటైర్మెంట్‌పై హడిన్ ఆసక్తికర వ్యాఖ్యలు

టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇటీవల అంతర్జాతీయ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా మూడో టెస్టు డ్రాగా ముగియగానే విలేకరుల ముందుకు వచ్చిన యాష్.. అంతర్జాతీయ క్రికెట్లో అన్ని ఫార్మాట్ల క్రికెట్కు వీడ్కోలు పలుకుతున్నట్లు వెల్లడించాడు. సిరీస్ మధ్యలోనే అశ్విన్ సడన్గా రిటైర్మెంట్ ఇవ్వడంతో భారత అభిమానులతో పాటుగా క్రికెట్ ఫ్యాన్స్ షాక్కు గురయ్యారు. తాజాగా అశ్విన్ రిటైర్మెంట్పై ఆసీస్ మాజీ క్రికెటర్ బ్రాడ్ హడిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.



రిజర్వ్ బెంచ్పై కూర్చోబెట్టడం వల్లే ఆర్ అశ్విన్ నిరుత్సాహానికి గురై వీడ్కోలు చెప్పాడని తాను భావిస్తున్నట్లు బ్రాడ్ హడిన్ పేర్కొన్నాడు. హడిన్ తాజాగా విల్లో టాక్లో మాట్లాడుతూ ఆస్ట్రేలియాతో తొలి మూడు టెస్టులను ముగ్గురు విభిన్నమైన స్పిన్నర్లతో భారత్ ఆడింది. ఇది చూస్తే టీమిండియా ఎలాంటి ప్రణాళిక లేకుండానే ఆసీస్ పర్యటనకు వచ్చినట్లు అనిపించింది. ఒకవేళ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్ విజయం సాధించి, అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించి ఉంటే అసలు సమస్యే ఉండేది కాదు. కానీ సిరీస్ మధ్యలోనే వీడ్కోలు పలకడం తమాషాగా ఉంది అని అన్నాడు.

ఎక్కువ మ్యాచ్లకు రిజర్వ్ బెంచ్పై కూర్చోబెట్టడంతోనే అశ్విన్ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు నాకు అనిపిస్తోంది. ఆస్ట్రేలియాపై అద్భుతమైన రికార్డు ఉన్న స్పిన్నర్గా నేను బెంచ్పై కూర్చోలేను, నేను అత్యుత్తమ స్పిన్నర్ కాదని మేనేజ్మెంట్ అనుకున్నపుడు ఇక్కడితో ఆడటం ఆపేస్తా అని యాష్ అనుకొని ఉండొచ్చు అని బ్రాడ్ హడిన్ తెలిపాడు. భారత్ ఆల్టైమ్ గ్రేట్ క్రికెటర్లలో అశ్విన్ ఒకడు. 106 టెస్టుల్లో 537, 116 వన్డేల్లో 156, 65 టీ20ల్లో 72 వికెట్లు పడగొట్టాడు. టెస్ట్ ఫార్మాట్లో 3,503 పరుగులు చేసిన అశ్విన్.. 6 సెంచరీలు, 14 అర్ధ శతకాలు బాదాడు.

# సంక్రాంతి టిక్కెట్ రేట్లు, స్పెషల్ షోలు..



నందమూరి అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'డాకు మహారాజ్'. వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక శ్రద్ధా శ్రీనాథ్, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

## 'డాకు మహారాజ్'

### ఒక పూర్తి ప్యాకేజ్‌లా ఉంటుంది

**బాలకృష్ణ గురించి?**

ఎన్నో ఏళ్ళ నుంచి సినీ పరిశ్రమలో ఉన్నాను, నేనొక బిగ్ స్టార్ ని అనే అహం బాలకృష్ణ గారిలో కొంచెం కూడా ఉండదు. సెట్స్‌లో అందరితో సరదాగా ఉంటారు. తన కంటే చిన్నా పెద్దా అని చూడకుండా దర్శకుడికి ఆయన ఎంతో గౌరవం ఇస్తారు. సినిమా కోసం దర్శకుడు ఏం చెప్తే అది చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు.

**'డాకు మహారాజ్' సినిమాలో నటించడం ఎలా ఉంది?**

నేను ఇప్పటివరకు కొన్ని విభిన్న సినిమాలు చేశాను. అయితే ఈ చిత్రం మాత్రం ఒక పూర్తి ప్యాకేజ్ లా ఉంటుంది. ఇలాంటి నేను ఇప్పటి వరకు చేయలేదు. కామెడీ, యాక్షన్, ఎమోషన్ అన్నీ ఉంటాయి. పైగా బాలకృష్ణ గారి సినిమా అంటే ఎక్కువ మంది ప్రేక్షకులకు నా ప్రతిభను చూపించే అవకాశం ఉంటుంది.

**మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

నా పాత్ర పేరు నందిని. చాలా సాఫ్ట్ గా ఉంటుంది. ఎంతో ఓపిక ఉంటుంది. అదే సమయంలో ఎప్పుడు మాట్లాడాలో స్పష్టంగా తెలుసు. నా పాత్రలో ఎంతో డెప్త్ ఉంటుంది. నటనకు కూడా ఎంతో ఆస్కారముంది.

**'డాకు మహారాజ్' మీ సినీ కెరీర్ పై ఎలాంటి ప్రభావం చూపనుంది?**

ఈ సినిమాపైనా, ఇందులో నేను పోషించిన నందిని పాత్ర పైనా ఎంతో నమ్మకంగా ఉన్నాను. నందిని పాత్రతో ప్రేక్షకులకు మరింత చేరువ కానున్నాను.

**ఈ సినిమా ప్రయాణంలో మీకు ఛాలెంజింగ్ గా అనిపించింది ఏంటి?**

నటిగా ఈ సినిమా నుంచి ఎంతో నేర్చుకున్నాను. ముఖ్యంగా ఇందులో డైలాగ్ లు కరెక్ట్ మెజర్ లో ఉంటాయి. డబ్బింగ్ చెప్పడానికి ఎక్కువ సమయం తీసుకున్నాను. ప్రతి డైలాగ్ మీద ఎంతో కేర్ తీసుకొని డబ్బింగ్ చెప్పించారు.

**మీ పాత్ర పరంగా 'జెర్సీ', 'డాకు మహారాజ్' సినిమాల్లో ఏది బెస్ట్ అంటే ఏం చెప్తారు?**

రెండూ వేటికవే ప్రత్యేకం. జెర్సీలో నేను పోషించిన సారా పాత్ర నా మనసుకి బాగా నచ్చిన పాత్ర. ప్రేక్షకులు కూడా ఎంతో ఆదరించారు. ఇప్పుడు డాకు మహారాజ్ లోని నందిని పాత్ర కూడా ప్రేక్షకులకు ఆ స్థాయిలో చేరువ అవుతుందనే నమ్మకం ఉంది.

**సితార ఎంటర్‌టైన్మెంట్స్ గురించి?**

సితార ఎంటర్‌టైన్మెంట్స్ నాకు జెర్సీ వంటి మెమరబుల్ ఫిల్మ్ ని ఇచ్చింది. నాపై నమ్మకం ఉంచి, ఇప్పుడు 'డాకు మహారాజ్'లో మరో మంచి పాత్ర ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. సితార ఎన్నో మంచి మంచి సినిమాలను నిర్మిస్తూ ఉంటుంది. అలాంటి బ్యానర్ లో సినిమా చేయడం ఎప్పుడూ గౌరవంగానే భావిస్తాను.

**దర్శకుడు బాబీ గురించి?**

బాబీ ప్రతిభగల దర్శకుడు. సినిమా పట్ల ఆయనకు ఎంతో పాషన్ ఉంది. అలాగే, బాబీలో మంచి నటుడు కూడా ఉన్నాడు. అద్భుతమైన సూచనలు ఇస్తూ, నటీనటుల నుంచి మంచి నటనను రాబట్టుకుంటారు.

**మీకు ఎలాంటి సినిమాలు, పాత్రలు చేయాలని ఉంది?**

అన్ని రకాల సినిమాలు చేయాలని ఉంది. నిజ జీవితానికి దగ్గరగా ఉండే పాత్రలు పోషించడానికి ఎక్కువ ఇష్టపడతాను.

## 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్'



రాకింగ్ స్టార్ యష్.. కె.జి.యఫ్ ఫ్రాంఛైజీ చిత్రాలతో గ్లోబల్ రేంజ్ స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయకుడు. బుధవారం(జనవరి8న) యష్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, సినీ ప్రేక్షకులకు ఆయన లేటెస్ట్ సెన్సేషనల్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' నుంచి 'బర్త్ డే పీక్' అంటూ గ్లింప్స్ రూపంలో ట్రీట్‌ను విడుదల చేశారు. ఈ వీడియోను గమనిస్తే యష్ స్టైలిష్ లుక్‌తో కనిపిస్తున్నారు. రొటీన్‌కు భిన్నంగా బోల్డ్ కంటెంట్‌తో సినిమా కథను వెండితెరపై ఆవిష్కరించే విధానంలో హద్దులను చెరిపేసేలా బర్త్ డే పీక్ ఉంది. యష్ గడ్డంతో పెడోరా, సూట్ డ్రెస్ వేసుకుని సిగార్ కాలుస్తూ స్టైలిష్‌గా కనిపిస్తూ క్లబ్‌లోకి ఎంట్రీ ఇవ్వటాన్ని, క్లబ్‌లోని ప్రతీ ఒక్కరి దృష్టిని యష్ ఆకర్షించటాన్ని గమనించవచ్చు. ఆయన క్లబ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న తీరు వావ్ అనేలా మరో డిఫరెంట్ అవతార్‌లో రాకింగ్ స్టార్ మెప్పించటం ఖాయంగా అనిపిస్తోంది. బోల్డ్‌గా, రెచ్చగొట్టే మూమెంట్స్ తో నిండిన ఈ గ్లింప్స్ ప్రేక్షకులను మత్తుతో కూడిన ఆకర్షణీయమైన, హద్దులు దాటిన ప్రపంచంలోకి ఆహ్వానిస్తుంది. సినిమా ఓ డిఫరెంట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌నిస్తుందనటంలో సందేహం లేదు. టాక్సిక్ సినిమా గురించి, రాకింగ్ స్టార్ యష్ గురించి డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ మాట్లాడుతూ "'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' సినిమా రొటీన్‌కు భిన్నంగా తెరకెక్కించిన సినిమా. గ్లింప్స్ చూస్తుంటేనే మనలో తెలియని ఓ డిఫరెంట్ ఫీలింగ్ కలుగుతుంది. యష్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన బర్త్ డే పీక్‌ను విడుదల చేశాం. యష్ దేశంలో పేరున్న వ్యక్తి. సినిమా ప్రపంచంలో డిఫరెంట్ స్టైల్ కలిగిన వ్యక్తి. అతన్ని దగ్గరగా గమనించే వారికి లేదా అతనితో కలిసి ప్రయాణించే వారికి తనెంత ముందు చూపుతో ఆలోచిస్తున్నాడనే విషయం తెలుస్తుంది. తను సినిమాల్లో చూపించబోయే కొత్తదనం గురించి బయటకు చెప్పరు.

## 12 రోజుల్లోఫుల్ కలెక్షన్స్ తో సక్సెస్ "డ్రింకర్ సాయి"

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. గత డిసెంబర్ 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యునానమస్ గా సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. "డ్రింకర్ సాయి" సినిమా యూత్, ఫ్యా మిలీ ఆడియెన్స్ ఆదర ణతో విడుదలైన అన్ని చోట్ల విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సినిమా 12 రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 5.74 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ సినిమాలోని కంటెంట్ యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుంటోంది.



**సంక్రాంతికి రిలీజ్ కాబోయే సినిమాల సందడి ఇప్పటికే షురూ అయిపోయింది. 'గేమ్ చేంజర్' తో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జనవరి 10న ప్రేక్షకుల ముందుకి వస్తున్నాడు. ఇక 'డాకు మహారాజ్' తో బాలయ్య జనవరి 12న థియేటర్స్ లో సందడి చేయడానికి సిద్ధమయ్యాడు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో జనవరి 14న విక్టరీ వెంకటేష్ ఫ్యామిలీ ఆడియన్స్ ని మెప్పించాలని అనుకుంటున్నాడు.**




ఈ మూడు కూడా స్టార్ హీరోల సినిమాలే కావడంతో అన్నింటి పైన హైప్ నెలకొని ఉంది. ఈ మూడు సినిమాల ట్రైలర్ కూడా ప్రేక్షకులకి బాగా కనెక్ట్ అయ్యాయి. దీంతో ఫ్యాన్స్ అయితే ఈ సినిమాలపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏపీలో 'గేమ్ చేంజర్', 'డాకు మహారాజ్' సినిమాల టికెట్ ధరలు పెంచుకోవడానికి పర్మిషన్ వచ్చేసింది. ప్రీమియర్ షోలకి కూడా అనుమతులు ఇచ్చారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ఇంకా టికెట్ ధరలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కంటెంట్ గట్టిగానే.. సంధ్య థియేటర్ దగ్గర జరిగిన ఘటన కారణంగా ప్రీమియర్ షోలకి పర్మిషన్ ఇచ్చేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీగా చెప్పారు. టికెట్ ధరలు పెంపు కూడా మూవీస్ బట్టి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అయితే ప్రస్తుతం సంక్రాంతికి వస్తోన్న మూడు సినిమాలలో రెండు దిల్ రాజు నిర్మించగా ఒకటి నైజాంలో డిస్టిబ్యూట్ చేస్తున్నారు. ప్రస్తుతం దిల్ రాజు తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎలా అయిన టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతులు తెచ్చుకోవాలని దిల్‌రాజు గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు. అందుకోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలవబోతున్నారు. ఈ మీటింగ్ తో టికెట్ రేట్లపై స్పష్టత వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రీమియర్ షోలకి అనుమతి ఉండకపోవచ్చనే టాక్ వినిపిస్తోంది. అయితే టికెట్ ధరలు పెంచుకోవడానికి పర్మిషన్ ఇస్తేనే 'గేమ్ చేంజర్' లాంటి పెద్ద సినిమాలు కమర్షియల్ గా నిలబడతాయి. ఇక మిడ్‌నైట్ ప్రీమియర్స్‌కు అనుమతులు లభించే అవకాశం లేనట్లు తెలుస్తోంది. 1 గంట షోకి పర్మిషన్ కావాలని మేకర్స్ ప్రయత్నం చేసినప్పటికీ వర్కౌట్ కాలేదని టాక్. ఇక తెల్లవారుజామున షోలకు అనుమతి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే ఈ ప్రీమియర్ షోలకి 600 రూపాయిల వరకు టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతి ఇచ్చారని అనుకుంటున్నారు. ప్రస్తుతం తెలుగులో ఎక్కువ పాన్ ఇండియా సినిమాలు వస్తోన్న సంగతి తెలిసిందే. సినిమా బడ్జెట్‌లు కూడా గణనీయంగా పెరిగాయి. కంటెంట్ క్వాలిటీ కోసం ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. ఇలాంటి సమయాలలో టికెట్ ధరలు పెంచితేనే పెట్టిన పెట్టుబడి రికవరీ అయ్యే అవకాశాలు ఉంటాయి. లేదంటే నిర్మాతలు నష్టపోతారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అయిన తెలంగాణ ప్రభుత్వం టికెట్ రేట్లు పెంచుకోవడానికి పర్మిషన్ ఇవ్వాలని ఇండస్ట్రీ పెద్దలు కోరుకుంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి నిర్ణయం ఎలా ఉంటుందనేది స్పష్టత వచ్చే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.



## ఏం ఉంటే సంతోషంగా ఉంటామో.. 'షష్టిపూర్తి' చెబుతుంది

రూపేష్ కథానాయకుడిగా మా ఆయి (MAA AA) ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన సినిమా 'షష్టిపూర్తి'. నట కిరీటి డా. రాజేంద్రప్రసాద్, రెండు సార్లు జాతీయ ఉత్తమ నటి పురస్కారం గెలుచుకున్న అర్చన ఇందులో ప్రధాన తారాగణం. క్లాసిక్ ఫిల్మ్ 'లేడీస్ టైలర్' విడుదలైన 38 ఏళ్ళ తర్వాత వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. ఆకాంక్షా సింగ్ ఇందులో రూపేష్ సరసన కథానాయికగా నటించారు. పవన్ ప్రభ దర్శకుడు. రూపేష్ చౌదరి నిర్మాత. ఈ చిత్ర గ్లింప్స్‌ని హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో టీమ్ విడుదల చేసింది. ఈ సందర్భంగా నటకిరీటీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. . అదృష్టం ఏమిటని అనుకుంటున్నారా? వయసుకు తగినట్లుగా పాత్రలు. రాజేం ద్ర ప్రసాద్‌కు షష్టిపూర్తి. నిజ జీవితంలో నాకు అరవై దాటిన తర్వాత షష్టిపూర్తి పెట్టకుండా తప్పించుకున్నాను. కానీ భగవంతుడు ఊరుకుం టాడా? ఇదిగో ఇలా షష్టిపూర్తి చేశాడు. ఇది సినిమా కాదు.. జీవితం. మీ అందరి ఇళ్లలోని వస్తువును అయిపోయాను నేను. పీవీ నరసింహారావు.. ప్రధానిగా చేశారు దేశానికి. ఆయన ఏమనేవారో తెలుసా.. 'ఇంట్లో కంచం ఉంటాది.. మంచం ఉంటాది.. ప్రసాదు ఉంటాడు' అని అనేవారు. నిజంగా నేను 'ఆ నలుగురు' తర్వాత చేసిన సినిమాలు భగవంతుడు వేసిన భిక్ష అనే అనుకోవాలి. నిజంగా ఈ సినిమాలో పనిచేసిన నేను కాదు.. అందరూ కూడా గర్వపడే సినిమా. ఎందుకంటే, సినిమా మారిపోయింది. సినిమా ఇంటికి వచ్చేసింది. ఓటీటీలో రూపంలో ఇంట్లోకి వచ్చేసింది. థియేటర్ల నుండి ఇంటికి వచ్చేసింది. ఒకప్పుడు నా సినిమాల గురించి ఏం మాట్లాడుకునే వారంటే.. ఇది రాజేంద్రప్రసాద్ సినిమానా? అయితే కారు పెట్టడానికి ప్లేస్ ఉండదండి. ఫ్యామిలీల ఫ్యామిలీలు సినిమాలకు వస్తారనేవారు. ఒక టికెట్ తెగే దగ్గర 10, 12 టికెట్లు తెగేవని అనేవారు. నిజంగా అది నిజ మైతే.. ఈ సినిమాను అందరూ థియేటర్లలో చూడాలి. తల్లిదండ్రుల పెళ్లి చూసే అవకాశం బిడ్డలకు ఉండదు. కానీ పిల్లలు చూడగలిగిన పెళ్లి ఏదైనా ఉందీ అంటే అది షష్టిపూర్తి ఒక్కటే. ప్రతి మనిషికి షష్టి పూర్తి చాలా ముఖ్యం. ఒక అద్భుతమైన సినిమా చేసే అవకాశాన్ని నాకు కల్పించాడు దర్శకుడు పవన్. ఫస్ట్ టైమ్ నిర్మాత అయినా కూడా.. ఎక్కడా చిన్న తేడా కూడా జరగకుండా చూసుకున్నాడు.

## మారుతి చేతుల మీదుగా అప్సరా రాణి 'రాచరికం'




అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రల్లో 'రాచరికం' అనే చిత్రం తెరకెక్కింది. ఈశ్వర్ నిర్మాతగా చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఈ మూవీని నిర్మించారు. సురేశ్ లంకలపల్లి, ఈశ్వర్ వాసె ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన కంటెంట్, పాటలు, పోస్టర్లతో అందరిలోనూ అంచనాలను పెంచేసింది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను స్టార్ డైరెక్టర్ మారుతి రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ మూవీ ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ కనించిన తీరు, డిఫరెంట్ లుక్స్, నటించిన విధానం చాలా కొత్తగా ఉంది. విలేజ్ పొలిటికల్ రివేంజ్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీ ట్రైలర్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. "రాచకొండ ఒక అడవి లాంటిదబ్బా.. ఈడ బలంతో పోరాడే పులులు, బలగంతో పోరాడే ఏనుగులు, ఎత్తుకు పై ఎత్తు వేసే గుంట నక్కలు, కాసుకుని కాటేసే విష సర్పాలు ఉంటాయి.. వాటి మధ్య జరిగే పోరులో రక్త పాతాలే తప్పా రక్త సంబంధాలు ఉండవు" అంటూ సాగిన ఈ ట్రైలర్ ఆద్యంతం అద్భుతంగా ఉంది.

## 'హైందవ' గూస్‌బంప్స్ టైటిల్ గ్లింప్స్



యాక్షన్-హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అకల్ట్ థ్రిల్లర్ చ%దీూా%12, డెబ్యుటెంట్ డైరెక్టర్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మూన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌లతో చాలా క్యూరియాసిటీ క్రియేట్ చేశాయి. సంయుక్త ఫీమేల్ లీడ్ గా నటిస్తున్న ఈ హై-బడ్జెట్ మూవీ కథ శతాబ్దాల నాటి దశావతార ఆలయం చుట్టూ వుంటుంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌తో వచ్చిన మేకర్స్ బ్రెత్ టేకింగ్ గ్లింప్స్ ద్వారా సినిమా టైటిల్‌ను లాంచ్ చేశారు. గ్లింప్స్ ఒక దట్టమైన అడవిలో సెట్ చేయబడిన టెర్రిఫిక్ విజువల్ తో ఓపెన్ అయింది. ఒక దుండగుల బృందం పవిత్రమైన దశావతార ఆలయానికి నిప్పు పెట్టడం ద్వారా దానిని నాశనం చేయడానికి ప్రయత్నిస్తుంటారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బైక్ నడుపుతూ పవర్ ఫుల్ ఎంట్రీ ఇచ్చారు. సింహం, అడవి పంది వెంటరావడం, డేగ (గరుడ) పైకి ఎగురడం కనిపిస్తోంది. ఆలయ చెరువులోని చేపలు కోపంతో దూకుతున్నాయి, తాబేలు గమనించడం ఆసక్తికరంగా వుంది. హీరో చేతిపై ఉన్న పచ్చబొట్టు ఆలయంలోని నాగదేవత (ఆదిశేష అవతారం)కి అద్దం పడుతుంది. ఆలయాన్ని ధ్వంసం చేసే ప్రయత్నాన్ని హీరో అడ్డుకోవడంలో పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. ఒక పవర్ ఫుల్ మూమెంట్ లో అతను ఒక ఎద్దుల బండిని తగులబెట్టాడు, విలన్‌లను దారంతో బంధిస్తాడు, మంటలు పవిత్రమైన విష్ణు నామాలు ఆకారాన్ని ఏర్పరుస్తాయి. ఈ మూలాంశం సింహం, అడవి పంది ముఖాలపై కూడా కనిపిస్తుంది, ఆకాశంలో విష్ణువు బహుళ రూపాలు కనిపిస్తాయి. చివరగా, హిందూయిజం సారాంశంతో ప్రతిధ్వనించే 'హైందవ' టైటిల్‌ను రివిల్ చేశారు.



## భాగ్యం లాంటి క్యారెక్టర్ ఇప్పటివరకూ చేయలేదు

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్‌లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ విలేకరుల సమావేశంలో 'సంక్రాంతికి వస్తున్నాం' విశేషాల్ని పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్ట్ లో ఎలా వచ్చారు ? ఈ మూవీ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

సుడల్ వెబ్ సిరిస్ షూటింగ్‌లో వున్నప్పుడు డైరెక్టర్ అనిల్ రావిపూడి నుంచి కాల్ వచ్చింది. ఓ క్యారెక్టర్‌కి లుక్ టెస్ట్ చేయాలని అన్నారు. నేను చాలా సర్ ప్రైజ్ అయ్యాను. ఆయన సినిమాలన్నీ చూశాను. ఇందులో నా క్యారెక్టర్‌కి ఒక యాస వుంది. ఆ యాసతో పాటు ఆ లుక్ టెస్ట్ కోసం హైదరాబాద్ వచ్చాను. ఓ డైలాగ్ ఇచ్చారు. రెండు లైన్స్ చెప్పగానే చాలని చెప్పి స్క్రిప్ట్‌ని నరేట్ చేశారు. నరేషన్ లో పడిపడి నవ్వుకున్నాను. నా కెరీర్ లో ఇంత ఎంజాయ్ చేసి విన్న స్క్రిప్ట్ ఇదే. భాగ్యం క్యారెక్టర్ కోసం చాలా వెదికారు. ఆ పాత్ర నాకు దక్కడం ఆనందంగా వుంది. ఇప్పటివరకూ చాలా సినిమాలు చేశాను. 'సంక్రాంతికి వస్తున్నాం' నాకు చాలా స్పెషల్. గోదారి గట్టు పాట అందరికీ రీచ్ అయ్యింది. నేను ఎయిర్ పోర్ట్ లో కనిపిస్తే ప్రతి ఒక్కరూ నాతో ఫోటో తీసుకుంటున్నారు. అది ఆ పాటకి వచ్చిన రీచ్. ఆ సాంగ్ ఒక వైల్డ్ ఫైర్ లా పాకింది. తెలుగులో నాకు ఇప్పటివరకూ సరైన డ్యూయెట్ సాంగ్ పడలేదు. ఆ లోటు గోదారి గట్టు పాటతో తీరింది. వెంకటేష్ గారు లాంటి బిగ్ హీరోతో ఇంత అద్భుతమైన సాంగ్ చేయడం అది ఇంత వైరల్ హిట్ కావడం ఆనందంగా వుంది. అలాగే సినిమాలో పాటన్నీ చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. పాటలు హిట్ అయితే సగం పాసైపోయినట్లే. ట్రైలర్ ఆ అంచనాలని మరింతగా పెంచింది. ఇది అందరూ ఎంజాయ్ చేసే సినిమా.

**వెంకటేష్‌తో యాక్ట్ చేయడం ఎలా అనిపించింది ?**

బిగినింగ్‌లో చాలా భయం వేసింది. ఎందుకంటే భాగ్యం.. మామూలు క్యారెక్టర్ కాదు. కత్తిమీద సాము లాంటి క్యారెక్టర్. కొంచెం బ్యాలెన్స్ తప్పినా కష్టమే. ఇంతకుముందు ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు. ఆడియన్స్ చుస్తున్నప్పుడు జాలి పుట్టే క్యారెక్టర్. చాలా క్రూసియాల్ రోల్. కాస్త శ్రుతిమించిన ఓవర్ డోస్ అయిపోతుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUD
NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044